## రిపోర్టర్లు కావలెను

ఎప్పటికప్పుడు వాస్తవ కథనాలను అందిస్తూ అనతికాలంలోనే ప్రజాదరణ పొందిన'తొలి ఆకాంక్ష' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో పని చేయడానికి జిల్లాల వారిగా బ్యూరోలు, నియోజకవర్గాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, మండల వారిగా కంట్రిబ్యూటర్లు కావలెను.

సెల్ :8333818121.9908333465

మీ బయోడేటా పై నంబర్లకి వాట్సప్ ద్వారా పంపగలరు



# తొలి ఆకాంక్ష

TGTEL/25/A1964

akankshanews.com — తెలుగు సంచలన దిన పత్రిక



## రిపోర్టర్లు కావలెను

సామాన్యుడికి అండగా,ప్రశ్నించే గొంతుకగా, ప్రజా చైతన్యమే లక్ష్యంగా నూతనంగా ప్రారంభమైన 'తొలి ఆకాంక్ష' దినపత్రికలో పనిచేయడానికి కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల, మంచిర్యాల,ఖమ్మం, ఆసిఫాబాద్,ఆదిలాబాద్,జగిత్యాల,జయశంకర్ భూపాలపల్లి,కామారెడ్డి, ములుగు, రంగారెడ్డి,భద్రాద్రి కొత్తగూడెం,జోగులాంబ గద్వాల,మహబూబ్‌నగర్,నాగకర్నూల్, మెదక్, నల్గొండ,నిర్మల్, నారాయణపేట,సూర్యాపేట,వికారాబాద్,వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి,హన్మకొండ జిల్లాలో పని చేయడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా

స్టాఫ్ రిపోర్టర్లు | మండల | నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను

Contact Number :
9908333465.8333818121



ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక : 66 ఎడిటర్ :పెనుగొండ సతీష్ ఆదివారం 12 అక్టోబర్ 2025 పేజీలు 8 వెల 5.00


### తెలంగాణ ఐకానిక్‌గా

# టీ స్క్వేర్ నిర్మాణం

**- నవంబర్ నెలాఖరుకల్లా పనులు చేపట్టాలి**

**- అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశం**



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 11: టీ స్క్వేర్ నిర్మాణం తెలంగాణ ఐకానిక్‌గా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఏఐ హబ్, టీస్క్వేర్ ప్రాజెక్టులపై ఐసీసీసీలో శనివారం ఆయన సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ, టీజీఐఐసీ సంయుక్తంగా ఈ రెండు ప్రాజెక్టులు చేపడుతున్నాయి. రాయదుర్గం సమీపంలో చేపట్టనున్న టీస్క్వేర్ నిర్మాణ పనులను నవంబర్ నెలాఖరుకు ప్రారంభించాలని సీఎం దిశా నిర్దేశం చేశారు. టీస్క్వేర్‌లో ఆపిల్ వంటి అంతర్జాతీయ సంస్థల ఔట్‌లెట్లు ఉండాలన్నారు. ఏఐ హబ్ తాత్కాలిక ఏర్పాటు కోసం ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ భవనాలను పరిశీలించాలని సూచించారు. ఏఐ హబ్ కోసం కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రముఖ ఏఐ సంస్థల ప్రతినిధులతో బోర్డు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ఐకానిక్ బిల్డింగ్‌గా వి-హబ్ ఉండేలా నిర్మాణం చేయాలని సంబంధిత అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్లో

2లో

### పదేళ్ళలో కాళేశ్వరం కడితే

# మూడేళ్ళకే కూలింది

- అయినా రికార్డుసతాయిలో ధాన్యం ఉత్పత్తి
- కృష్ణాగోదావరి జలాల్లో రాజీపడేది లేదు
- ఆల్మట్టి ఎత్తును ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించం
- హరీష్ రావు అబద్దాల ప్రచారంమానుకోవాలి
- మీడియా సమావేశంలో మంత్రి ఉత్తమ్



(ఆకాంక్ష న్యూస్)

హనుమకొండ, అక్టోబర్ 11 : తెలంగాణ నీటి హక్కులను కాపాడేందుకు తాము పోరాడుతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్ట్‌పై కేంద్రానికి ఇప్పటికే లిఖిత పూర్వక ఫిర్యాదు చేశామని చెప్పారు. అలాగే ఆలమట్టి ఎత్తు పెంపునకు వ్యతిరేకంగా కూడా తాము ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు. బనకచర్ల ప్రాజెక్టును ఏపీ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో కట్టకుండా చూస్తామని మంత్రి ఉత్తమ్ ప్రకటించారు. అయితే నీటి పంపకాల పంచాయతీలో మంత్రి హోదాలో హాజరైన ఏకైక వ్యక్తిని తానేనని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గుర్తు చేశారు. మీరు నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ పనికి రాకుండా పోయిందంటూ హరీశ్ రావుకు చురకలంటించారు. ఈ 22 నెలల్లో కాళేశ్వరం ప్రాజెక్ట్ నయాపైసా కూడా పనికి రాలేదన్నారు. మంత్రి సీతక్కతో కలిసి హనుమకొండలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిరుపయోగంగా ఉండి. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నుంచి చుక్కనీరు లిఫ్ట్ చేయకుండా మేం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ మూడో

2లో

## మెగా టెక్స్‌టైల్ పార్కులో ఉత్పత్తి

### ఎక్స్ వేదికగా కెటిఆర్ హర్షం



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 11 : వరంగల్‌లోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో ఉత్పత్తిపై భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. మొదటి యూనిట్ ఉత్పత్తి ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ప్రపంచ మార్కెట్లకు టీషర్టులు ఎగుమతి చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. తమ ప్రభుత్వ హయాంలో 2023లో కాకతీయ టెక్స్‌టైల్ పార్కులో ఫ్యాక్టరీలకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. 11 యంగ్ వన్ కార్పొరేషన్ ఫ్యాక్టరీలకు భూమిపూజ చేశామన్నారు. అన్ని యూనిట్లు ప్రారంభమైతే.. వరంగల్ ప్రధాన వస్త్ర కేంద్రంగా మారుతుందని వివరించారు. 'వ్యవసాయం నుంచి ఫ్యాషన్' నినాదంతో టెక్స్‌టైల్ పార్కును స్థాపించినట్లు కేటీఆర్ చెప్పారు.

## కాంగ్రెస్‌లో మరో ఇద్దరు మంత్రుల పంచాయితీ

**- మేడారం కాంట్రాక్టుల విషయంలో రచ్చ**

**- వరంగల్‌లో వేలు పెడుతున్న పొంగులేటి**

**- మండిపడ్డ కొండా సురేఖ దంపతులు**



(ఆకాంక్ష న్యూస్)

వరంగల్, అక్టోబర్ 11 : మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్ మధ్య వివాదం మరువక ముందే.. కాంగ్రెస్ క్యాబినెట్ మంత్రుల మధ్య మరో లొల్లి మొదలైంది. మేడారం అభివృద్ధి టెండర్ల విషయంలో వరంగల్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, ఆ శాఖకు చెందిన మంత్రుల మధ్య విభేదాలు ముదిరి రచ్చకెక్కాయి. మంత్రి పొంగులేటిపై దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సీఎం రేవంత్ రెడ్డికి, పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేశారు. వరంగల్ రాజకీయాలతోపాటు దేవాదాయ శాఖలో మంత్రి పొంగులేటి జోక్యం చేసుకుంటున్నట్లు కొండా దంపతులు అందులో పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకి ఫోన్ చేసిన కొండా మురళి ఆయనకు ఫిర్యాదు చేశారు. పొంగులేటి తన సొంత కంపెనీకి పనులు

2లో

### సిఎం రేవంత్ రెడ్డి

# నల్లమల పిల్లి

**- కృష్ణా, గోదావరి నీళ్లు దోస్తున్నా ఉలుకేదీ**

**- బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు వెటకారం**



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 11 : తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నల్లమల పులి కాదు.. నల్లమల పిల్లి అని మాజీ మంత్రి హరీశ్‌రావు సెటైర్లు వేశారు. కింది నుంచి గోదావరి నీళ్లు ఏపీ తీసుకుపోతే.. పైన కృష్ణా నీళ్లు కర్ణాటక తీసుకుపోతే, మన బ్రతుకు ఏం కావాలని హరీశ్‌రావు ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి మొన్న మల్లికార్జున ఖర్గేను పరామర్శించడానికి కర్ణాటకకు వెళ్లినప్పుడు, ఆలమట్టి డ్యాం ఎత్తు పెంపు గురించి సిద్ధరామయ్య, శివకుమార్ దగ్గర మాట్లాడుతాడను కున్నా. వాళ్ళ కాంగ్రెస్ పార్టీ

2లో

### 42 శాతం రిజర్వేషన్లకు

# కాంగ్రెస్ కట్టుబడి ఉంది

**- బీజేపీ, బీఆర్ఎస్ కలిసి బీసీ రిజర్వేషన్లను అడ్డుకునే కుట్ర**

**- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు**



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబరు 11: తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని మరోసారి టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ల జీవోను, ఎన్నికల నోటిఫికేషన్ అమలుపై హైకోర్టు స్టే ఇచ్చినందున సుప్రీంకోర్టుకు వెళ్లి అప్పీలు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అక్కడ వెసులు బాటు దొరుకుతదని ఆశిస్తున్నట్లు తెలిపారు. రిజర్వేషన్లు ఆపటంలో అసలైన ముద్దాయి బీజేపీ అని విమర్శించారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి బీసీ రిజర్వేషన్లను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. గవర్నర్ దగ్గర బిల్లుని పెండింగ్ లో ఉంచారని.. గవర్నర్‌ను నియమించేది ఎవరని ప్రశ్నించారు. మూడు చట్టాలు ఒక ఆర్డినెన్సు గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉన్నాయని చెప్పారు. బీసీలకు నోటి దాకా వచ్చిన ఫలాలను అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ కు చిత్తశుద్ధి ఉందన్న ఆయన.. మోదీ బీసీ ప్రధాని అని చెప్పుకునే బీజేపీ నేతలు, బీసీ రిజర్వేషన్ బిల్లుపై ఎందుకు ఒత్తిడి తీసుకురావటం లేదు? అని ప్రశ్నించారు. ఏపీ ప్రాజెక్టు బనకచర్ల విషయంలో చేయాల్సింది అంత చేశారని విమర్శించారు. బీఆర్ఎస్ ఉదాసీనత వల్ల జీవో ఇచ్చారని దుయ్యబట్టారు.

### ఐపిఎస్ అధికారి

# ఆత్మహత్యపై సిఎం దిగ్భ్రాంతి



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబరు 11 : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన హర్యానా కేడర్ ఐపీఎస్ అధికారి, ఏడీజీపీ వై పూరన్ సింగ్ ఆత్మహత్య చేసుకోవడం పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అణగారిన వర్గాలకు వ్యతిరేకంగా జరిగిన ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. కులం కారణంగా బలవంతంగా ఆత్మహత్య చేసుకున్న ఘటనకు ఈ ఐపీఎస్ అధికారి మృతి ఒక ఉదాహరణ అని ఆయన పేర్కొన్నారు. అడిషనల్ డీజీపీ స్థాయి అధికారిని కులం పేరుతో వేధించడం చూస్తే.. సామాన్య ప్రజల దయనీయ జీవన పరిస్థితులను అర్థం చేసుకో వచ్చునన్నారు. ఇలాంటి అసహనకర సంఘటన చోటు చేసుకోవడం తీవ్ర ఆందోళనకరమని విచారం వ్యక్తం చేశారు. అణచి వేతకు గురైన వర్గాల పట్ల

2లో

# 14న బిసి కులాల బంద్

**– కిషన్ రెడ్డి మద్దతు కోరిన కృష్ణయ్య**



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబరు11 :బీసీ రిజర్వేషన్లకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంపై నిరసనగా ఈ నెల 14న రాష్ట్ర వ్యాప్త బంద్‌కు పిలుపునిస్తున్నట్లు బీసీ సంఘాల నాయకుడు ఆర్ కృష్ణయ్య ప్రకటించారు. అన్ని బీసీ సంఘాల మద్దతుతో బంద్ నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. అందరూ కలిసి బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. రాజకీయ పార్టీలు, కుల

2లో

### తెలంగాణలో

# నాలుగు రోజుల పాటు వర్షాలు

**- హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి**

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబరు 11 : తెలంగాణలో నాలుగు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉత్తర తమిళనాడు తీరప్రాంతం, పరిసర ప్రాంతాల్లో సగటు సముద్రమట్టానికి 4.5 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని పేర్కొంది. ఉత్తర కోస్తాంధ్ర, పరిసర ప్రాంతాల్లో సగటు సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని.. దక్షిణ ఒడిశా నుంచి ఏపీ తీర ప్రాంతం మీదుగా ఉత్తర తమిళనాడు

2లో

### రాహుల్ కూడా కొరినీ లాగా

# పోరాడుతున్నారు

**- కాంగ్రెస్ నేత సురేంద్ర రాజ్‌పుత్ పోస్ట్ వైరల్**



(ఆకాంక్ష న్యూస్)

న్యూఢిల్లీ, అక్టోబర్ 11 : ప్రస్తుతం ఎవరి నోట విన్నా నోబెల్ శాంతి బహుమతి గురించే చర్చ నడుస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించే ఈ నోబెల్ శాంతి పురస్కారం ఈ ఏడాది వెనెజువెలా ప్రధాన ప్రతిపక్ష నాయకురాలు, ప్రస్తుతం అజ్ఞాతంలో

2లో

# వైద్య వృత్తిని వ్యాపారంగా కాకుండా ప్రజా సేవగా భావించాలి

## - ఆర్ఎంపీలకు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

(ఆకాంక్ష న్యూస్)

దర్శి, అక్టోబర్ 11 : వైద్య వృత్తిని వ్యాపారంగా కాకుండా ప్రజా సేవగా భావించాలని ఆర్ఎంపీలకు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ కోరారు. దర్శి కురిచేడు రోడ్ లోని చలివేంద్ర కొండ వద్ద ఆర్ఎంపి పి.ఎం.పి ప్రజా వైద్యుల సంక్షేమ సంఘం కమ్యూనిటీ హాలుకు దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ గారు టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, మాజీ శాసన సభ్యులు నారపుశెట్టి పాపారావు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ పేరులోనే ప్రజా వైద్యం ఉంది ఆ పేరును మనం నిలుపుకోవాలన్నారు. గ్రామాల లో ఆర్ఎంపీలు ప్రాణదాతలు అన్నారు. ప్రతి ఒక్కరికి ఏ చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా మీరే గుర్తొస్తారని ఆమె వివరించారు. అందుకు అనుగుణంగా నేను ఒక డాక్టర్ గా మీ అందరికీ ఒక ముఖ్య విషయం చెప్పదలు చుకున్నాను ఆర్ఎంపీలు తమ వృత్తి నైపుణ్యతను పెంపొందిం చుకోవాలని తద్వారా గ్రామాలలో ప్రజా ఆరోగ్య సేవతో పాటు మన ఉపాధి కూడా ఉంటుందన్నారు అంతేకానీ ఎలాంటి వృత్తి పుణ్యత లేకుండా కొందరు ఆర్ఎంపీలు డబ్బు కోసం ఈ వృత్తిలోకి వస్తున్నారని అది చాలా బాధాకరమని అలాంటి వారు కొన్ని ఇబ్బందులు ఎదుర్కొంటారని ఆమె హెచ్చరించారు. జబ్బులు గుర్తించడం చిన్నచిన్న వైద్య సేవలు అందించి మెరుగైన వైద్య సేవల కోసం డాక్టర్ పట్టా పొందిన ఉన్నత మైన డాక్టర్ల వద్దకు పంపించాలని ప్రజల ప్రాణాలు పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కమిషన్ల కోసం వృత్తి గౌరవాన్ని పోగొట్టుకోవద్దని ఆమెతో పలికారు. ప్రతి గ్రామంలో ఆర్ఎంపీలు అంటే ఎంతో గౌరవభావం ఉంటుందని వారిని వారి ప్రాణదాతలుగా పరిగణిస్తారని ఆమె తెలిపారు. ప్రతి ఒక్క ఆర్.ఎం.పి ఒక గ్రామ ప్రాణదాతగా ప్రజా సేవకులుగా తమ వృత్తి ధర్మాన్ని పాటించాలని కోరారు. మీ అందరి అభివృద్ధి సంక్షేమం కోసం మీరు అడగగానే ఈ భవనానికి అవసరమైన స్థలాన్ని ఉచితంగా అందజేయడం జరిగిందని ఆమె వివరించారు. ప్రతి ఇంటికి మీరు వెళుతుంటారు ప్రతి వారి బాగోగులు తెలుసుకుంటారు మీరు మన కూటమి ప్రభుత్వం చేసే మంచి పనులను కూడా ప్రజలకు వివరించాల్సిన బాధ్యత తీసుకోవాలని మంచి ప్రభుత్వాన్ని మంచి నాయకులను మనం ముందుకు తీసుకువెళ్లాలని రాష్ట్ర అభివృద్ధిలో మీరంతా భాగస్వామిలు అవ్వాలని ఆమె పిలుపునిచ్చారు. మన ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ గారు, ఐటీ విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ బాబు గారు, వైద్య ఆరోగ్యశాఖ మార్చిలు సత్య కుమార్ యాదవ్ గారు కృషిని ప్రతి గడపకు తీసుకువెళ్లే బాధ్యతను మీరు తీసుకోవాలన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలని అభివృద్ధికి అందరూ సమిష్టిగా సహకరించాలని కోరారు. ప్రతి గ్రామంలో ప్రతి ఇంట్లో ఏ సమస్య వచ్చినా ముందు మీకే తెలుస్తుందని మీరు గ్రామంలోని సమస్యలకు నాకు వారదులుగా నిలవాలని ప్రతి సమస్యను నా దృష్టికి తేవాలని ప్రతి ఒక్కరూ నా ఫోన్ నెంబర్ నోట్ చేసుకోవాలని ఆరోగ్యంతో పాటు సమాజ సేవలో ప్రతి వైద్యుడు సైనికుల్లాగా పని చేయాలని ఆమె పిలుపునిచ్చారు. మరీ మరీ చెబుతున్నాను ఆర్ఎంపీ డాక్టర్లు ప్రజా వైద్యులుగా ప్రజలకు సేవ చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమం లో దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి - సుబ్బారావు, ఆర్ఎంపీ స్టేట్ అధ్యక్షులు : గోవింద రాజు, నాగేశ్వర రావు, ఆర్ఎంపీ జిల్లా అధ్యక్షులు : కృష్ణ రెడ్డి, దర్శి టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్న, నియోజకవర్గం లోని ఆర్ఎంపీలు డాక్టర్లు అందరూ పాల్గొన్నారు.









# అన్న క్యాంటీన్లో పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమం

(ఆకాంక్ష న్యూస్)

అక్టోబర్ 11(గుడివాడ):యోగ గురువులు,సామాజికవేత్త గుడివాడ మున్సిపల్ షాప్ అసోసియేషన్ అధ్యక్షులు నవోదయ శ్రీనివాస్ సతీమణి కంచర్ల శివ లీల అకాల మరణం అనంతరం నేడు పెద్దకర్మ సందర్భంగా మున్సిపల్ షాప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్లో పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ షాప్స్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ గుడివాడలో ఏ సేవా కార్యక్రమం చేసిన తనవంతు సహాయం అందించడమే కాకుండా ఎంతోమందికి యోగ పై అవగాహన కలిగిస్తూ అనేక కార్యక్రమాలు నిర్వహించిన వ్యక్తి శ్రీనివాస్, అటువంటి వ్యక్తికి తీరని లోటుగా ఆ ఇంట విషాదం నెలకొనడం తమకు ఎంతో దుఃఖాన్ని కలిగించిందని తెలియజేశారు.కంచర్ల శివ లీల ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ నేడు తమ వంతుగా ఈ సేవా కార్యక్రమానికి నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ గఫార్, కొత్త సుబ్బారావు గజవల్లి బాలకృష్ణ, గుప్తా, వేముల కుటుంబరావు,రవ్వ హేమంత్ ఫణీంద్ర కుమార్, రవ్వ స్వామివల్లంకొండ రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ కూడా కొరినీ లాగా పోరాడుతున్నారు

మొదటిపేజీ తరువాయి

ఉన్న మరియా కొరీనా మచాడోను వరించింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆశలపై నీళ్లు చల్లుతూ 2025 నోబెల్ శాంతి బహుమతి కొరీనా మచాడోకు నోబెల్ కమిటీ శుక్రవారం ప్రకటించింది. దీంతో ఈ వ్యవహారం ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా చర్చకు దారితీస్తోంది. ఈ క్రమంలో కాంగ్రెస్ నేత పెట్టిన ఓ పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. మరియా కొరీనా తమ దేశంలో రాజ్యాంగ హక్కుల కోసం పోరాడినందుకు ఆమెకు నోబెల్ బహుమతి ఇచ్చారని ఉత్తరప్రదేశ్‌కు చెందిన కాంగ్రెస్ నేత సురేంద్ర రాజ్‌పుత్ తెలిపారు. అమెలానే ఇప్పుడు మన దేశంలో రాజ్యాంగ పరిరక్షణ కోసం, ప్రజల హక్కుల కోసం ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పోరాడుతు న్నారని పేర్కొన్నారు. 'రాజ్యాంగ హక్కుల కోసం పోరాడినందుకు వెనెజువెలా ప్రతిపక్ష నాయకురాలికి ఈ ఏడాది నోబెల్ శాంతి లభించింది. భారత్‌లో రాజ్యాంగాన్ని కాపాడే పోరాటానికి ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నాయకత్వం వహిస్తున్నారు' అంటూ తన పోస్టులో రాసుకొచ్చారు. ఆయనకు కూడా శాంతి పురస్కారం ఇవ్వాలని పరోక్షంగా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ మేరకు కొరీనా మచాడో, రాహుల్ ఉన్న ఫొటోలను ట్వీట్‌కు జత చేశారు. ప్రస్తుతం ఈ పోస్టు వైరల్ అవుతోంది.

# పదేళ్లలో కాళేశ్వరం కడితే..మూడేళ్లకే కూలింది

మొదటిపేజీ తరువాయి

పంటలో కూడా భారతదేశంలో అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ రికార్డు సృష్టించింది. ఈ సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా 108.5లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పడుతోంది. దాంట్లో 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేయబోతోంది. భారత దేశంలో ఇంత ధాన్యం ఇప్పటి వరకు ఏ రాష్ట్రం కొనుగోలు చేయలేదని మంత్రి వివరించారు. హరీశ్ రావు మంత్రిగా ఉన్న సమయంలో గోదావరి జలాలను ఆంధ్రకు అప్ప జెప్పారని గుర్తు చేశారు. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణ వాటా నీటిని తాము కాపాడుకుంటామని తెలిపారు. తప్పుడు మాటల ద్వారా అవాస్తవ ఆరోపణలు చేస్తున్నారంటూ హరీశ్ రావుపై మండిపడ్డారు. తెలంగాణ నీటి హక్కులను కాపాడడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బీఆర్ఎస్ కట్టిన ఏకైక కాళేశ్వరం ప్రాజెక్టు, మేడిగడ్డ కూలిపోయిందని వ్యంగ్యంగా అన్నారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ తుమ్మడిహెట్టి వద్ద ట్టటెడు మట్టి ఎత్త లేదని విమర్శించారు. గోదావరి జలాల విషయంలో సైతం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే తెలంగాణకు మేలు జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. హరీశ్ రావు మాట్లాడిన మాటలలో వాస్తవాలు ఏమి లేవని.. ఈ తరహా ప్రచారాన్ని మానుకోవా లంటూ ఆయనకు ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. దేశంలోనే అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ రికార్డుల కెక్కిందని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. త్వరలో ధాన్యం కొనుగోళ్లు కూడా ప్రారంభమవుతాయన్నారు.గోదావరి, కృష్ణా జలాల విషయంలో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందంటే అది భారత రాష్ట్ర సమితి పాలనలోనే. కృష్ణా జలాల్లో 511 టీఎంసీలు ఏపీ ప్రభుత్వం తీసుకోవచ్చని, తెలంగాణకు కేవలం 299 టీఎంసీలు చాలని సంతకాలు చేసింది కేసీఆర్ ప్రభుత్వమే. మన నీటి హక్కులు కాపాడే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ముందుకెళ్తున్నాం. నీటి వాటాల విషయంలో మాజీ మంత్రి హరీశ్‌రావు చేస్తున్న ఆరోపణలన్నీ అవాస్తవాలే. గోదావరి- బనకచర్ల ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వ్యతిరేకిస్తోంది. ఇదే విషయాన్ని గతంలో అనేక సార్లు చెప్పాం. కర్ణాటకలో అల్మట్టి డ్యాం ఎత్తు పెంపును కూడా వ్యతిరేకిస్తున్నాం. కృష్ణా జలాల్లో 70 శాతం తెలంగాణకే కేటాయించాలని మేం వాదనలు వినిపిస్తున్నాం. పదేళ్లలో భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు మాత్రమే నిర్మించింది. అది కూడా మూడేళ్లకే కూలిందని మంత్రి ఉత్తమ్ అన్నారు.అవాస్తవాలు మాట్లాడుతూ.. తమ ప్రభుత్వాన్ని బద్నాం చేయడం మానుకోవాలని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి. హరీశ్ రావుకు తెలంగాణ భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. అబద్దాలను ప్రచారం చేస్తూ ఆరోపణలు చేయడం సరికాదంటూ హరీశ్ రావుకు ఆయన హితవు పలికారు. బనకచర్లపై హరీష్ రావు చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. అంతేకాదు.. బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణానికి పార్టీ వ్యతిరేకమని తాము మొదటి నుంచి చెబుతున్నామని గుర్తు చేశారు.

# తెలంగాణలో నాలుగు రోజుల పాటు వర్షాలు

మొదటిపేజీ తరువాయి

వరకు సగటు సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతుందని చెప్పింది. శనివారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఆదివారం కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో.. సోమవారం కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. మంగళవారం ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

# 14న బిసి కులాల బంద్

మొదటిపేజీ తరువాయి

సంఘాలు బంద్‌కు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. బంద్‌కు బీజేపీ మద్దతు ఇవ్వాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కోరడం జరిగిందని తెలిపారు. దీనిపై పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని కిషన్ రెడ్డి చెప్పారని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చాక కోర్టులు జోక్యం చేసుకోవడం ఏంటని ప్రశ్నించారు. బీసీ సంఘాలు ఇప్పటికే పెద్ద ఎత్తున రౌండ్ టేబుల్ సమావేశం, నిరసనలు, ధర్నాలు చేస్తున్నారని ఎంపీ ఆర్.కృష్ణయ్య వెల్లడించారు.

# ఐపిఎస్ అధికారి ఆత్మహత్యపై సిఎం దిగ్భ్రాంతి

మొదటిపేజీ తరువాయి

చూపిస్తున్న ద్వేషం.. సమాజాన్ని విషపూరితం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తరహా అవమానకర సంఘటనల వల్ల రాజ్యాంగం, సమానత్వంతోపాటు న్యాయంపై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లుతోందన్నారు. అణగారిన వర్గాలపై ఈ తరహా దాడులను ప్రతి ఒక్కరూ తీవ్రంగా ఖండించాలంటూ ఈ సందర్భంగా ప్రజలకు సీఎం రేవంత్ పిలుపునిచ్చారు. ఇది ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ ఘటనపై దేశంతోపాటు ప్రజలంతా ఆలోచించాలన్నారు. మృతుని కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

# గాంధీపై అనుచిత వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి

చేసిన శ్రీకాంత్ భరత్‌పై దేశద్రోహం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. వాక్ స్వాతంత్రం పేరిట హద్దులు మీరి కొంతమంది మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. శ్రీకాంత్ భరత్ వ్యాఖ్యలపై సినీ ఇండస్ట్రీ పెద్దలు స్పందించాలని కోరారు. త్వరలో మా అసోసియేషన్ అధ్యక్షుడు విష్ణు మంచుని కలిసి శ్రీకాంత్ భరత్ సభ్యత్వం రద్దు చేయాలని కోరుతామని పేర్కొన్నారు.

# మరింత పెరిగిన బంగారం ధరలు

మొదటిపేజీ తరువాయి

రూపాయలు పెరిగింది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర 1, 87, 000కు చేరుకుంది. దేశ రాజధాని ఢిల్లీలో వెండి ధర రూ. 1, 77, 000గా ఉంది. ఈ ఏడాది చివరి నాటికి కిలో వెండి ధర రెండు లక్షల రూపాయలకు చేరుకుంటుందని నిపుణులు అంచనా వేశారు. అయితే ప్రస్తుతం సిల్వర్ వేగం చూస్తుంటే అంత సమయం పట్టేలా కనిపించడం లేదు

# కాంగ్రెస్‌లో మరో ఇద్దరు మంత్రుల పంచాయితీ

మొదటిపేజీ తరువాయి

ఇప్పించుకుంటున్నా రని తెలిపారు. ఆయన వల్ల జిల్లాలో తాము ఇబ్బంది పడుతున్నామని వెల్లడించారు. అదేవిధంగా జిల్లా రాజకీయాలను ఖర్గేకి వివరించారు. పార్టీ పెద్దలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ దృష్టికి కూడా ఈ విషయాన్ని తీసుకెళ్లారు. హైకమాండ్ నుంచి సానుకూల స్పందన వచ్చిందని కొండా దంపతులు పేర్కొన్నారు. కాగా, ఇటీవల మేడారంలో పర్యటించిన సీఎం రేవంత్ రేవంత్ రెడ్డి.. పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో వరంగల్ జిల్లా రాజకీయాల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జోక్యం చేసుకుంటున్నారంటూ కాంగ్రెస్ నేత కొండా మురళి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ జిల్లాలో పొంగులేటి పెత్తనం ఏంటని ఆయన ప్రశ్నించారు. దీనిపై ఏఐసీసీకి ఫిర్యాదు చేశారు. దేవాదాయ శాఖలో పొంగులేటి జోక్యంపై పార్టీ జాతీయ అధ్యక్షుడు ఖర్గేకు ఫిర్యాదు చేశారు. మేడారం టెండర్ల వ్యవహారంపై ఫిర్యాదు చేసినట్లు సమాచారం. పొంగులేటి సొంత కంపెనీకి పనులు ఇప్పించుకున్నారని అందులో ఆరోపించారు. ఈ వ్యవహారంలో సోనియాగాంధీ, రాహుల్ గాంధీలతోపాటు మీనాక్షి నటరాజన్‌కు సైతం కొండా మురళి ఫిర్యాదు చేశారు. ఈ విషయంలో హైకమాండ్ నుంచి సానుకూల స్పందన వచ్చినట్లు ఆయన తెలిపారు.

# సిఎం రేవంత్ రెడ్డి నల్లమల పిల్లి

మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వం అయినా రేవంత్ రెడ్డి మాట్లాడలేదు. ఆలమట్టి డ్యాం ఎత్తు పెంచితే తెలంగాణ ఎడారిగా మారుద్దని కనీసం బుద్ధి రేవంత్ రెడ్డికి లేదు. రాహుల్ గాంధీతో కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక ఫోన్ కూడా చేపించలేకపోతున్నాడు రేవంత్ రెడ్డి. రేవంత్ రెడ్డి ఢిల్లీకి బ్యాగులు మోయడం ఒక్కటే పని కాదు.. తెలంగాణ బాగోగుల గురించి కూడా పట్టించుకో అని హరీష్ రావు సూచించారు. ఏపీ 463 టీఎంసీల నీళ్లు మళ్లిస్తే నేను మీద 112 టీఎంసీలు ఆపుకుంటా అని కర్ణాటక అంటుంది.. నేను 74 టీఎంసీలు ఆపుకుంటా అని మహారాష్ట్ర అంటుంది. 112 టీఎంసీలు కర్ణాటక, 74 టీఎంసీలు మహారాష్ట్ర ఆపితే మన పరిస్థితి ఏంది. మాట్లాడితే నల్లమల బిడ్డ అంటాడు.. ఆ నల్లమలను అనుకొని పారే కృష్ణా నదిలో ఆ మహబూబ్ నగర్ జిల్లాకు నష్టం జరిగితే ఎందుకు మాట్లాడటం లేదు. నువ్వు నల్లమల పులివా, పిల్లివా, ఎలుకవా.. ఎందుకు మాట్లాడటం లేదు. పులి అయితే మాట్లాడేవాడివి.. పిల్లివి, ఎలుకవు కాబట్టి మాట్లాడటం లేదు అని హరీశ్‌రావు ఘాటుగా విమర్శించారు.

# తెలంగాణ ఐకానిక్‌గా టీ స్క్వేర్ నిర్మాణం

మొదటిపేజీ తరువాయి

శనివారం మధ్యాహ్నం ఏఐ హబ్, టీస్క్వేర్ అభివృద్ధిపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు, స్పెషల్ చీఫ్ సెక్రటరీలు జయేష్ రంజన్, సంజయ్ కుమార్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, టీజీఐఐసీ ఎండీ శశాంక, టీ్గ÷బైర్ ఎండీ వేణుప్రసాద్, ఐటీ శాఖ డిప్యూటీ సెక్రటరీ భవేశ్ మిశ్రా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నవంబర్ నెల చివరి కల్లా వి హబ్ పనులు ప్రారంభం కావాలని అధికారుల ను రేవంత్ రెడ్డి ఆదేశించారు. వి హబ్ నిర్మాణం కోసం జైకా ఫండ్ వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. వి హబ్ నిర్మాణంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని.. పార్కింగ్‌కు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూడాలని చెప్పారు. వి హబ్‌లో ఆపిల్ లాంటి ఇంటర్నేషనల్ బ్రాండ్స్ తమ ఔ÷–లటెట్స్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు.




# స్థానిక సంస్థల ఎన్నికలకు బీఎస్పీ రెడీ...

## - కార్యకర్తలకు పిలుపునిచ్చిన జిల్లా అధ్యక్షుడు రాజనర్సయ్య

పెద్దపల్లి,అక్టోబర్ 11 (ఆకాంక్ష) : జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ పూర్తి స్థాయిలో పోటీకి సిద్ధంగా ఉండాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్ల రాజనర్సయ్య పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం బహుజన్ సమాజ్ పార్టీకి జాతీయ పార్టీ హెూదాతో "ఏనుగు" గుర్తును కేటాయించిందని తెలిపారు. ఈ గుర్తు కింద జిల్లాలోని ప్రతి మండలంలోనూ, ప్రతి స్థానిక సంస్థలోనూ బీఎస్పీ అభ్యర్థులు పోటీ చేయనున్నట్లు వెల్లడించారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త గ్రామ స్థాయిలో ప్రజలతో అనుబంధాన్ని పెంపొందించాలని రాజనర్సయ్య సూచించారు. బీఎస్పీ అంబేద్కర్ సిద్ధాంతాల ఆధారంగా సామాజిక న్యాయం కోసం కృషి చేస్తుందని, ఆ దిశగా పార్టీ విస్తరణకు అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పెద్దపల్లి జిల్లా ఇంఛార్జి పెగ నరేష్, పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఇంఛార్జి శీపెల్లి కొమురయ్య పాల్గొన్నారు. సమావేశానికి పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.



# జీడీకే 1 ఇంక్లైన్‌లో 'శ్రామిక బాట' మాసపత్రిక విడుదల

గోదావరిఖని,అక్టోబర్ 11 (ఆకాంక్ష): సింగరేణి కార్మికుల హక్కుల సాధనలో ఎల్లప్పుడూ అగ్రగామిగా నిలిచిన ఏఐటియుసి ఆధ్వర్యంలో శనివారం జిడికె వన్ ఇంక్లైన్‌లో "శ్రామిక బాట" సెప్టెంబర్ మాస పత్రికను ఘనంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచ్ ఉపాధ్యక్షులు సంకె అశోక్ మాట్లాడుతూ...దేశంలోని కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడేది ఏఐటియుసి మాత్రమేనని, పోరాటాల ద్వారానే కార్మికుల హక్కులను సాధించిన ఘనత ఏఐటియుసికే చెందుతుందని పేర్కొన్నారు. "శ్రామిక బాట" పత్రికలో ప్రచురితమవుతున్న వ్యాసాలు కార్మిక చట్టాలు, సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన పెంపొందించేందుకు ఎంతో ఉపయోగకరమని, ప్రతి కార్మికుడు ఈ పత్రికను చదవడం ద్వారా తమ హక్కులపై అవగాహన పెంచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి పిట్ కమిటీ నాయకులు పాల్గొన్నారు. ఆర్జీ వన్ బ్రాంచ్ ఉపాధ్యక్షులు సంకె అశోక్, పిట్ సెక్రటరీ మానాల శ్రీనివాస్, నాయకులు కలవేణి రాజేష్, సిర్ర మల్లికార్జున్, నేరెళ్ళ తిరుపతి, కొప్పుల లింగయ్య, ఎం. దేవేందర్ రెడ్డి, పి. రమేశ్ గౌడ్, జి. శంకరయ్య, పడాల కనకరాజు, ఎర్రగొల్ల చేరాలు తదితరులు పాల్గొని పత్రికను విడుదల చేశారు. కార్మికుల సంక్షేమం కోసం ఏఐటియుసి చేపడుతున్న కార్యక్రమాలకు కార్మిక వర్గం పూర్తి సహకారం అందించాలని నాయకులు పిలుపునిచ్చారు.

# మెదక్ జిల్లాలో దారుణం.. మహిళపై అత్యాచారం

మెదక్,అక్టోబర్ 11(ఆకాంక్ష) :మెదక్ జిల్లాలో మరో దారుణ ఘటన చోటు చేసుకుంది. ఏడుపాయలకు వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న ఓ వెంచర్ ఆవరణలో దుండగులు మహిళపై అత్యాచారానికి పాల్పడిన సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. శనివారం బాధితురాలు ఏదో పనిమీద బయటకు వెళ్లిన సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఆమెను వెంచర్ ప్రాంతానికి లాక్కెళ్లి ఈ దారుణానికి ఒడిగట్టినట్లు సమాచారం. మహిళ ఏడుపు విన్న స్థానికులు ఆ ప్రాంతానికి చేరుకొని పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న మెదక్ టౌన్ పోలీసులు వైద్య పరీక్షల నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. డీఎస్పీ ఆధ్వర్యంలో పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి, ఆధారాలు సేకరించారు. ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి, నిందితుల కోసం గాలింపు చర్యలు ప్రారంభించారు. సమీప సీసీటీవీ దృశ్యాలను పోలీసులు పరిశీలిస్తున్నారు.

# హత్య కేసును 24 గంటల్లో ఛేదించిన పోలీసులు




రామగిరి,అక్టోబర్ 11 (ఆకాంక్ష) : రామగిరి మండలం సెంటినరీ కాలనీ సమాఖ్య కార్యాలయం వద్ద చోటు చేసుకున్న హత్య కేసులో 24 గంటల్లోనే నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ వివరాలు వెల్లడించారు. న్యూ మారేడుపాకకు చెందిన కోట చిరంజీవి (35) పోతన కాలనీలో మీ సేవా కేంద్రం నడుపుతూ జీవనం సాగించేవాడు. 2019లో భార్య మృతిచెందిన తరువాత ఒంటరిగా ఉంటున్నాడు. ఈ క్రమంలో పనిమీద తన వద్దకు వచ్చిన పొలవైన సంధ్యారాణితో పరిచయం ఏర్పడింది. కాలక్రమేణా చిరంజీవి ఆమెను వేధించడం, ఫోన్లు, మెసేజీలు పంపడం మొదలుపెట్టాడు. మాట్లాడకపోతే చంపేస్తానని బెదిరించేవాడు. వేధింపులు భరించలేక సంధ్యారాణి భర్త కుమార్, తండ్రి మల్లయ్యలకు విషయం తెలిపింది. ఊర్లో పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ జరిగినా చిరంజీవి ప్రవర్తనలో మార్పు రాలేదు. అక్టోబర్ 10న సెంటినరీ కాలనీలోని సమైక్య కార్యాలయం వద్దకు చిరంజీవి వెళ్లి సంధ్యారాణితో వాగ్వాదానికి దిగాడు. భయపడిన నిందితురాలు తన భర్త, తండ్రి, అన్నలకు ఫోన్ చేసి సహాయం కోరింది. కొద్దిసేపటిలో అక్కడికి వచ్చిన వారు చిరంజీవిపై దాడి చేశారు. మల్లయ్య వద్ద ఉన్న ఇనుపరాడుతో చిరంజీవి తలపై కొట్టగా, ఇతరులు పట్టుకున్నారు. తలపై బలమైన గాయంతో చిరంజీవి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనపై మృతుడి తమ్ముడు కోట రామ్ చరణ్ ఫిర్యాదు మేరకు రామగిరి పోలీసులు కేసు నమోదు చేశారు. రామగుండం కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపల్లి డీసీపీ కరుణాకర్ ఆదేశాల మేరకు ఏసీపీ ఎం. రమేష్ నేతృత్వంలో ప్రత్యేక బృందం ఏర్పాటు చేశారు. దర్యాప్తులో భాగంగా పెంచికల్‌పేట్ ఎక్స్ రోడ్ వద్ద ఐఓసీ పెట్రోల్ బంక్ సమీపంలో నిందితులను పట్టుకున్నారు. నిందితులుగా పొలవైన సంధ్యారాణి (34), అనవేనా మల్లయ్య (62), అనవేన నరేష్ (37), పొలవెన కుమార్ (36), పిడుగు చందు (26)లను పోలీసులు అరెస్ట్ చేశారు. వీరంతా పెంచికల్‌పేట్ గ్రామానికి చెందినవారు. హత్యకు ఉపయోగించిన ఇనుపరాడు, కత్తి, మూడు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ చేసిన నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు ఏసీపీ రమేష్ తెలిపారు.

# యాదవ సంఘం భవనానికి 40 లక్షల నిధుల మంజూరు

## - రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం



మంథనిరూరల్,అక్టోబర్ 11 (ఆకాంక్ష) : మంథని మున్సిపాలిటీ పరిధిలోని గొల్లగూడెం బోయిన్‌పేటలో రాధాకృష్ణ యాదవ సంఘం భవన నిర్మాణానికి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు 40 లక్షల రూపాయల నిధులను మంజూరు చేశారు. ఈ నిధుల సాంక్షన్‌తో స్థానిక యాదవ సోదరులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శనివారం మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి, ఆయనకు కాంగ్రెస్ పార్టీ తరఫున గొల్లగూడెం యాదవ సోదరులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రాధాకృష్ణ యాదవ సంఘం అధ్యక్షులు పర్షవేణ గణేష్ యాదవ్, మండల యాదవ సంఘం అధ్యక్షులు పర్షవేణ మోహన్ యాదవ్ మాట్లాడుతూ.. మంథని మున్సిపాలిటీ పరిధిలోని గొల్లగూడెం బోయిన్‌పేటలో యాదవ సంఘ భవనాన్ని కమ్యూనిటీ హాల్‌గా అభివృద్ధి చేసి, అన్ని సామాజిక కార్యక్రమాలకు ఉపయోగపడేలా నిర్మిస్తామన్నారు. మా యాదవ కులానికి ఈ నిధుల మంజూరు గొప్ప అవకాశం అని మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకి, వారి కుటుంబానికి మేమంతా రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు పోలు శివ, పర్షవేణ (ఆర్కె) రాజు యాదవ్, మిరియాల శ్రీనివాస్ యాదవ్, పేరవేణ కొమురయ్య యాదవ్, పర్షవేణ సతీష్ యాదవ్, గడ్డి కుమార్ యాదవ్, పర్షవేణ సంతోష్ యాదవ్, పర్షవేణ శంకర్ యాదవ్, ఉడుత రవి యాదవ్, నాగనవేన సతీష్ యాదవ్, తాత అంకుష్ యాదవ్, ముచ్చర్ల రవి యాదవ్, ఎర్రవీణ వినయ్ యాదవ్, మిరియాల శ్రావణ్ యాదవ్ తదితర యాదవ సంఘ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కుల సభ్యులు పాల్గొన్నారు.



# ఘనంగా మానవ హక్కుల వేదిక డాక్టర్ బాలగోపాల్ వర్ధంతి

గోదావరిఖని టౌన్, (ఆకాంక్ష న్యూస్)అక్టోబరు 11 : తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం, తెలంగాణ స్నేహ సాహితీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బాలగోపాల్ 16వ వర్ధంతి శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన అమరత్వాన్ని గుర్తుచేస్తూ 16వ వర్ధంతిని స్నేహ సాహితీ గ్రంథాలయంలో సాహితీ గ్రంథాలయంలో నిర్వహించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ... ప్రజలకు జరిగిన నష్టాలను కష్టాలలో నేనున్నానంటూ ప్రజల వెంట ఉంటూ ఎన్నో నష్టాలను కష్టాలలో బాలగోపాల్ వెన్నంటి ఉండేవారని తెలిపారు. బాలగోపాల్ సింగరేణి కార్మికులకు పరిశ్రమలలో జరిగే కష్టనష్టాలను కార్మిక వర్గానికి తెలియజేసేవారని ఓపెన్ కాస్టను. వ్యతిరేకిస్తూ మా భూములను మాకే కావాలి మా ఉద్యోగాలు మాకే కావాలి సింగరేణి ప్రాంతమంతా ప్రజా సంఘాలను వింటేసుకొని ప్రజలను చైతన్య వంతం చేసారని తెలిపారు. మానవ హక్కుల కాపాడాల్సిన అవసరం రాజ్యాంగానికి ఉందని, హక్కులను అమలు చేయాలని నిరంతరం కొట్లాడి వారని పేర్కొన్నారు. మేధావి వర్గంతో చర్చించి అనునిత్యం ప్రజలతో ఏకమైన బాలగోపాల్ లేకపోవడం చాలా బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం సభ అధ్యక్షత చేయడం జరిగింది. తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి కుమారస్వామి. స్నేహ సాహితీ గ్రంథాలయం చైర్మను. ఏలేశ్వరం వెంకటేశం.రైతు సంఘం నాయకులు మూడు మడుగుల మల్లన్న. ప్రజా సంఘాల నాయకులు. లక్ష్మి నారాయణ జివి రాజు. పుట్ట.రాజన్న. కృపాక రమేష్ బీరయ్య తదితరులు పాల్గొన్నారు



# ముస్త్యాల గ్రామంలో బోర్లు మంజూరు

## - దాహార్తి తీర్చిన మాజీ సర్పంచ్ లావణ్య



గోదావరిఖని, అక్టోబర్ 11 (ఆకాంక్ష): రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో గ్రామస్థులు ఎదుర్కొంటున్న నీటి సమస్యను పరిష్కరించేందుకు తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య చొరవ చూపారు. గ్రామంలో నీటి కొరత తీవ్రంగా ఉన్న విషయాన్ని ఆమె ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకి,ఆర్జీ%-%1 జీఎం లలిత్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే స్పందించి ముస్త్యాల గ్రామానికి రెండు బోర్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. వీటిలో ఒక బోరు రాంనగర్‌లో, మరొక బోరు ఎస్సీ వాడాలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ లావణ్య మాట్లాడుతూ, "మా గ్రామ ప్రజలు చాలా కాలంగా తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను గమనించి వెంటనే స్పందించి బోర్లు మంజూరు చేసిన మంత్రి శ్రీధర్ బాబుకి, జీఎం లలిత్ కుమార్ కి గ్రామ ప్రజల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. గ్రామస్థులు కూడా మాజీ సర్పంచ్ లావణ్య చొరవను అభినందిస్తూ, ఆమె ప్రజా సేవా ధృక్పథాన్ని ప్రశంసించారు.

# సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి హామీ

గోదావరిఖని,అక్టోబర్ 11 (ఆకాంక్ష) : సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గుర్తింపు సంఘం ఏఐటియుసి నాయకులు సంస్థ ఉన్నతాధికారులను కలిశారు. శనివారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో జరిగిన ఈ సమావేశంలో ఏఐటియుసి అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్‌లు సింగరేణి సి అండ్ ఎండి బలరాం నాయక్, డైరెక్టర్ (ఫైనాన్స్) గౌతం పోట్రులను కలిసి వివిధ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, సింగరేణిలో కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చ జరిగిందని తెలిపారు. ముఖ్యంగా డిపెండెంట్ ఎంప్లాయ్‌మెంట్‌కు సంబంధించిన మెడికల్ ఫిట్‌గా తేలిన కార్మికుల పిల్లలకు వెంటనే పోస్టింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని వారు కోరగా, అధికారులు సానుకూలంగా స్పందించారని తెలిపారు. అదేవిధంగా మెడికల్ బోర్డు ఏర్పాటుకు సంబంధించిన అంశాన్ని త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని వెల్లడించారు. మారుపేర్ల సమస్య విషయంలో కూడా అధికారుల స్పందన సానుకూలంగా ఉందని ఏఐటియుసి నేతలు తెలిపారు. ట్రాన్స్ఫర్ల విషయంలో మ్యూచువల్ ట్రాన్స్ఫర్లు వెంటనే పరిష్కరిస్తామని, సాధారణ ట్రాన్స్ఫర్లు మూడు సంవత్సరాల సర్వీస్ నిబంధన ప్రకారం అమలు చేస్తామని అధికారులు వెల్లడించారని చెప్పారు. క్లర్క్ నియామకాలపై రిక్రూట్‌మెంట్ పరీక్షను త్వరగా నిర్వహించాలని కోరగా, దానిపై కూడా అధికారులు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. మైనింగ్ సిబ్బంది లేదా ట్రేడ్స్‌మెన్ మెడికల్ అన్‌ఫిట్‌గా తేలిన పక్షంలో వారిని సర్ఫేస్‌లో సూటబుల్ జాబ్‌లో కొనసాగించే దిశగా చర్యలు చేపడతామని, దీనిపై త్వరలో సర్క్యులర్ విడుదల చేస్తామని అధికారులు తెలిపారు. డిస్మిస్ అయిన కార్మికులకు మరో అవకాశం ఇవ్వాలని, వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరగా, ఈ అంశంపై కూడా చర్చ జరగిందని ఏఐటియుసి నాయకులు తెలిపారు. మొత్తం మీద కార్మికుల సమస్యల పరిష్కారంపై సి అండ్ ఎండి, డైరెక్టర్ ఫాలు సానుకూలంగా స్పందించారని, త్వరలోనే ఈ అంశాలపై స్పష్టమైన నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారని నాయకులు వివరించారు. ఏఐటియుసి నాయకులు కార్మికుల ప్రయోజనాల కోసం నిరంతరం కృషి చేస్తామని, సంస్థతో చర్చల ద్వారా సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు.

# జయహెూ...పింగళి ప్రదీప్ రెడ్డి అన్న గారు

హన్మకొండ/శనిగరం ,అక్టోబర్ 11 (ఆకాంక్ష న్యూస్): హన్మకొండజిల్లా, కమలాపూర్ మండలం శనిగరం గ్రామం నుండి ఎర్రగట్టు గుట్ట వరకు ఉన్న ప్రధాన రహదారి అనేక గుంతలు పడి రోడ్డు అధ్వానం గా ఉండి అనేక ప్రమాదాలు జరిగిన సమయం లో చాలా మంది ఆ గుంతలలో పడి చనిపోయారు...కాళ్ళు చేతులు విరిగి హాస్పిటల్ లలో లక్షలు ఖర్చుపెట్టుకొని బాధలు అనుభవించిన కుటుంబాలు ఎన్నో ఉన్నాయి. ఈ విషయంలో అనేక సార్లు పత్రికల ద్వారా వచ్చినప్పటికీ ఎవరూ స్పందించే వారే లేరు.

# మేడారం టెండర్లపై కాంగ్రెస్‌లో అంతర్గత యుద్ధం...

## - మంత్రి పొంగులేటిపై కొండా దంపతుల ఫిర్యాదు
## - రేవంత్, ఖర్గే, సోనియా దృష్టికి విషయం



తెలంగాణ బ్యూరో (ఆకాంక్ష) : మేడారం అభివృద్ధి టెండర్ల వ్యవహారంపై తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రుల మధ్య విభేదాలు తీవ్ర స్థాయికి చేరాయి. వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మధ్య రగడ రచ్చకెక్కింది. టెండర్ల కేటాయింపుల్లో జోక్యం చేసుకుంటున్నారని ఆరోపిస్తూ కొండా దంపతులు సీఎం రేవంత్ రెడ్డి, పార్టీ అధిష్టానం, ఎఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేలకు ఫిర్యాదు చేశారు. కొండా సురేఖ, కొండా మురళి దంపతులు తమ ఫిర్యాదులో మంత్రి పొంగులేటి తన సొంత కంపెనీలకు మేడారం అభివృద్ధి పనుల కాంట్రాక్టులు ఇప్పించుకుంటున్నారని ఆరోపించారు. ఆయన చర్యల వలన జిల్లాలో రాజకీయ సమీకరణాలు దెబ్బతింటున్నాయని, తమ అనుచరులు ఒత్తిడికి గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నేపథ్యంలో కొండా మురళి ఎఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకి స్వయంగా ఫోన్ చేసి ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. అంతే కాదు, పార్టీ పెద్దలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌లకు కూడా పూర్తి వివరాలు అందజేశారు. హైకమాండ్ నుంచి తక్షణ సమీక్షా నివేదిక కోరినట్లు సమాచారం. వరంగల్ జిల్లా రాజకీయాల్లో మేడారం టెండర్ల వివాదం కొత్త వలయాన్ని సృష్టించింది. ఇప్పటికే మంత్రి అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్‌ల మధ్య పలు విభేదాలు వెల్లడి కాగా, ఇప్పుడు పొంగులేటి%–%కొండా దంపతుల మధ్య కొత్త వివాదం ప్రభుత్వం ఇమేజ్‌పై ప్రతికూల ప్రభావం చూపనుంది. మంత్రుల మధ్య భిన్నాభిప్రాయాలు బయటపడటంతో జిల్లా కాంగ్రెస్ శ్రేణుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. కొందరు నేతలు ఈ రగడను పరిష్కరించడానికి సీఎం రేవంత్ రెడ్డి నేరుగా జోక్యం చేసుకోవాలని కోరుతున్నారు. రేవంత్ ఇటీవల మేడారం పర్యటనలో అభివృద్ధి పనులకు భారీగా నిధులు కేటాయించిన నేపథ్యంలో, ఇప్పుడు టెండర్ల కేటాయింపుపై వస్తున్న ఆరోపణలు కొత్త సవాలుగా మారాయి. వర్గపోరుతో విసుగు చెందిన కార్యకర్తలు పార్టీ ప్రతిష్ట దెబ్బతింటుందని అభిప్రాయ పడుతున్నారు. రేవంత్ నేతృత్వంలోని ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని చూస్తున్న ఈ సమయంలో, మేడారం టెండర్ల వ్యవహారం వల్ల మంత్రుల మధ్య పెరుగుతున్న విభేదాలు కాంగ్రెస్ లో అంతర్గత సంక్షోభానికి దారితీసే అవకాశముంది. హైకమాండ్ ఎలా స్పందిస్తుందో, రేవంత్ రెడ్డి ఈ రగడను ఎలా సమసిపరుస్తారో అనే ఆసక్తి రాష్ట్ర రాజకీయ వర్గాల్లో నెలకొంది.

# ఘనంగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శాతాబ్ది ఉత్సవ వేడుకలు

## శాతాబ్ది ఉత్సవ వేడుకలలో పాల్గొన్న రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సభ్యులు...






జగిత్యాల,అక్టోబర్ 11 (ఆకాంక్ష) : రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్థాపించి నేటి విజయ దశమితో వంద సంవత్సరాలు పూర్తయిన శుభ సందర్భంగా శనివారం జగిత్యాల జిల్లాలోని ధర్మపురి పట్టణ కేంద్రంలోని స్థానిక ఆర్ఎస్ఎస్ ధర్మపురి శాఖ ఆధ్వర్యంలో ధర్మపురి ఖండ లోని సంఘ స్వయం సేవకులు ధర్మపురి నగర వీధులలో పద సంచలన్ కార్యక్రమాలను ఎంతో ఘనంగా నిర్వహించారు. స్థానిక గాంధీ విగ్రహం నుండి సర్దార్ వల్లభాయ్ పటేల్ మీదుగా, తెలుగు వాడ నుండి బ్రాహ్మణ సంఘం మీదుగా, దేవాలయము నుండి నంది కూడలి మీదుగా, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కూడలి నుండి హనుమాన్ వాడ మీదుగా, కాషెట్టి వాడ నుండి శివాజీ విగ్రహం మీదుగా, నంది కూడలి నుండి గాంధీ కూడలి మీదుగా,పట్టణ కేంద్రంలోని అన్ని ముఖ్య కూడలి లను కలుపు కోని న్యూ టీటీడీ కళ్యాణ మండపం వరకు అన్ని ప్రధాన రహదారుల మీదుగా స్వయం సేవకుల పద సంచలన్ కార్యక్రమంను ఎంతో ఘనంగా నిర్వహించారు. సంఘ్ వందేళ్ల పండగ వేల స్వయం సేవకులలో ఉత్సాహాన్ని, రాబోవు రోజులలో సమాజంలో చేపట్టే విస్తృతమైన పనులతో పాటు, ప్రతి గృహాన్ని కలిసి సంఘ ఆలోచనని తెలియజేస్తే జన జాగరణ కార్యక్రమం, 100 సంవత్సరాల కార్యక్రమంలో సంఘ సేవ సమరసత అసమానతలను రూపు మాపడంతో పాటు, స్వదేశీ వస్తువులను ప్రోత్స హించడం ప్రతి ఒక్కరి భాధ్యత అని, ముఖ్య అతిథులు కార్యక్రమాన్ని ఉద్దేశించి తమ అమూల్యమైన సందేశాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రంగు లక్ష్మీ నరహరి,సంగి నరసయ్య నేరెళ్ల తిరుపతి, నూతి కట్ల సత్యం, మహేందర్ లతో పాటు, మూడు వందల యాభై మందికి పైగా గన వేశా దారి స్వయం సేవకులతో పాటు, ముఖ్య అతిథులు, కార్యక్రమ నిర్వహకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 714లో పలు భవనాలు నిర్మాణం చేయాలి






| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| Odela | Odela | 689 | SK | 17.07 | - | - |
| Odela | Odela | 701 | PP | 0.17 | - | - |
| Odela | Odela | 708 | Bhiladakla | 0.02 | - | - |
| Odela | Odela | 711 | PP | 0.08 | - | - |
| Odela | Odela | 714 | KK | 1.29 | - | - |
| Odela | Odela | 715 | KK | 0.38 | - | - |
| Odela | Odela | 718 | KK | 0.38 | - | - |
| Odela | Odela | 719 | KK | 0.27 | - | - |
| Odela | Odela | 750 | PP | 0.13 | - | - |
| Odela | Odela | 829 | PP | 4.19 | 4.15 | - |

ఓదెల (ఆకాంక్ష) : ఓదెల గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమిని ప్రజల అవసరాలకు అనుగుణంగా వినియోగించాలంటూ గ్రామ ప్రజలు కోరుతున్నారు. గ్రామంలోని ఊర చెరువు సమీపంలో ఉన్న సర్వే నెంబర్ 714లో సుమారు 1.29 గుంటలు, అలాగే సర్వే నెంబర్ 715లో 38 గుంటలు, మొత్తం 2.27 గుంటల ప్రభుత్వ భూమి ఉందని సమాచారం. ఈ భూమి ప్రస్తుతం ఖాళీగా ఉండటంతో, గ్రామ ప్రజలు దీన్ని అభివృద్ధి దిశగా ఉపయోగించాలన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ భూమిపై సబ్ పోస్ట్ ఆఫీస్, గ్రంథాలయం, ఆయుర్వేదిక్ హాస్పిటల్, రైతు సహకార సంఘం భవనం వంటి పలు ప్రజాపయోజన భవనాలను నిర్మిస్తే ప్రజలకు ఎన్నో విధాలుగా ఉపయోగం కలుగుతుందని పేర్కొన్నారు. అదే విధంగా మహిళా భవనం కూడా ఇక్కడ నిర్మిస్తే గ్రామంలోని మహిళలకు సౌకర్యవంతమైన వేదిక లభిస్తుందని అభిప్రాయపడ్డారు. ఓదెల గ్రామ పరిసరాల్లో ఇప్పటికే బస్టాండు, కూరగాయల మార్కెట్, అంగన్వాడి కేంద్రం, పశువైద్యశాల, శివాలయం, గ్రామపంచాయతీ కార్యాలయం ఒకే ప్రాంతంలో ఉండడం గ్రామ ప్రజలకు సౌకర్యంగా ఉందని తెలిపారు. ఈ పరిసరాల్లోనే కొత్త భవనాలు నిర్మిస్తే మొత్తం సేవా కేంద్రాలు ఒకే ప్రాంతంలో అందుబాటులో ఉంటాయని, ప్రజలకు సమయం మరియు ప్రయాణంలో ఆదా అవుతుందని గ్రామ పెద్దలు సూచించారు. సుమారు 12 వేలకుపైగా జనాభా కలిగిన ఓదెల గ్రామ ప్రజలకు ఈ భవనాల నిర్మాణం ఎంతో మేలు చేస్తుందని వారు తెలిపారు. లేదంటే ఖాళీగా ఉన్న ఈ ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురయ్యే అవకాశం ఉందని, ఇప్పటికే కొంత భూభాగం ఆక్రమణకు గురైందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక ఈ భూమిలో ఇప్పటికే పోచమ్మ గుడి నిర్మాణం పూర్తయిందని, ఆ ప్రాంగణంలోనే ఇతర ప్రజాసేవా భవనాలు కూడా నిర్మిస్తే ఆ ప్రాంతం గ్రామ ప్రజలకు ముఖ్య కేంద్రంగా మారుతుందని స్థానికులు తెలిపారు. ప్రభుత్వం ఈ విషయాన్ని గుర్తించి, భూమి చుట్టూ హద్దులు నిర్ణయించి, ప్రజాపయోజన భవనాల నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం దీనిపై సానుకూలంగా స్పందించి గ్రామ ప్రజల సౌకర్యార్థం ఈ ప్రాజెక్టులను అమలు చేయాలని గ్రామ ప్రజలు ఆకాంక్ష వ్యక్తం చేస్తున్నారు.

# బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి

## - నేత్రదానంకు అంగీకారం తెలిపిన కుటుంబ సభ్యులు
## - నేత్రాలను సేకరించిన ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్






గోదావరిఖని,అక్టోబర్ 11(ఆకాంక్ష):రామగిరి మండలం,8వ కాలనీ ఎస్టి టు 2041 క్వార్టర్ లో నివసించే జోగు కొమరమ్మ(48) రాత్రి బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించగా కుటుంబ సభ్యులు గుండెలవిసేలా రోదించారు. కొమరమ్మ నేత్రాలను దానం చేస్తే, ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించవచ్చని కుటుంబ సభ్యులకు, సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి అవగాహన కల్పించారు. అక్కడే ఉన్నటువంటి ఐఎన్టియుసి సెంట్రల్ కమిటీ మెంబర్ తిరుపతి, సదాశయ సభ్యులు కుమార్ ఒప్పించగా దుఃఖంలో కూడా స్పందించి కొమరమ్మ నేత్రాలను దానం చేయడానికి భర్త సారయ్య ఓసిపి వన్ ఉద్యోగి, కొడుకులు వంశీకృష్ణ, అరుణ్ కుమార్,కూతురు ప్రగతి శ్రీ అంగీకారం తెలిపారు. మృతుని నేత్రాలను ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సేకరించి హైదరాబాదుకు తరలించారు. ఈ కార్యక్రమంలో సదాశయ సలహాదారులు మాజీ కార్పొరేటర్ మారెల్లి రాజిరెడ్డి, సదాశయ పట్టణ అధ్యక్షులు అనంత రాములు,మాజీ కార్పొరేట్ మందల కిషన్ రెడ్డి,మహేందర్ రెడ్డి,గడ్డం తిరుపతి,యోగేష్ ప్రకాష్ పాల్గొని నేత్రదాతకు ఘనంగా నివాళులు అర్పించారు. విషాదంలో కూడా ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించడానికి కొమరమ్మ నేత్రాలను దానం చేయడానికి అంగీకారం తెలిపిన కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి,గౌరవ అధ్యక్షులు–కమాన్పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి,ముఖ్య సలహాదారులు నూక రమేష్,కార్యదర్శి భీష్మాచారి,ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు, సలహాదారులు లగిశెట్టి చంద్రమౌళి,పెద్దపెల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత,కమాన్పూర్ లైన్స్ క్లబ్ కార్యదర్శి నల్లవెల్లి శంకర్, కోశాధికారి డాక్టర్ విజయకుమార్,ఓసీపీ 1ఇంజనీర్ రాజు అభినందించారు. కొమరమ్మ అకాల మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# ఆగ్రా జిల్లాలో అరుదైన కర్వా చౌత్ సంబరాలు

## – ఇద్దరు భార్యలతో భర్త ఉపవాసం, పూజలు కలిసి నిర్వహణ



ఆగ్రా,అక్టోబర్ 11 (ఆకాంక్ష): ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రా జిల్లాలో అరుదైన ఘటన చోటు చేసుకుంది. సాధారణంగా భార్య భర్త కోసం ఉపవాసం ఉండే కర్వా చౌత్ పండుగను ఈసారి ఇద్దరు భార్యలు కలిసి జరుపుకోవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఎత్మద్దౌలా ప్రాంతానికి చెందిన రాంబాబు నిషాద్ అనే వ్యక్తి తన ఇద్దరు భార్యలు షీలా దేవి, మన్ను దేవిలతో కలిసి కర్వా చౌత్ పర్వదినాన్ని సంబరంగా జరుపుకున్నాడు. ఇద్దరు భార్యలు కూడా ఒకే చోట కూర్చొని భర్త రాంబాబును పూజించి, ఉపవాసాన్ని ముగించారు. ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ నెటిజన్లలో చర్చనీయాంశంగా మారాయి. వివరాల్లోకి వెళితే.. దశాబ్దం క్రితం రాంబాబు నిషాద్ మొదటి భార్య షీలా దేవితో వివాహం చేసుకున్నాడు. వీరికి పిల్లలు కూడా ఉన్నారు. అయితే కొంత కాలం తరువాత రాంబాబు మన్ను దేవి అనే మహిళను ప్రేమించాడు. ఈ విషయం తెలుసుకున్న షీలా దేవి పెద్దగా అభ్యంతరం వ్యక్తం చేయకపోవడంతో ముగ్గురు పరస్పర అవగాహనకు వచ్చి, ఒక గుడిలో రాంబాబు రెండవ వివాహం చేసుకున్నాడు. ఆ తరువాత నుంచి ముగ్గురూ ఒకే కుటుంబంలా కలిసికట్టుగా జీవిస్తున్నారు. కర్వా చౌత్ సందర్భంలో షీలా దేవి, మన్ను దేవి ఇద్దరూ ఉదయం నుంచే ఉపవాసం ఆచరించి సాయంత్రం చంద్రదర్శనం అనంతరం రాంబాబు చేతులమీదుగా నీరు తాగి వ్రతాన్ని ముగించారు. ఈ సమయంలో ముగ్గురూ పంచుకున్న స్నేహభావం, ఆనందం ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో వేగంగా వైరల్ అయ్యాయి. ప్రేమ ఉన్నచోట గొడవలకు స్థానం ఉండదు. పరస్పర గౌరవం ఉంటే మూడు మనసులు ఒకటిగా ఉండగలవు అని ఈ సందర్భంగా రాంబాబు వ్యాఖ్యానించాడు. స్థానికులు కూడా ఈ సంఘటనను ఆసక్తిగా గమనిస్తూ, ఇది భిన్నమైనా మంచి ఉదాహరణ అని అభిప్రాయ పడుతున్నారు. కర్వా చౌత్ వంటి భక్తి, ప్రేమ పర్వదినం ఈసారి ఆగ్రాలో మూడు హృదయాలను ఒకే బంధంతో కలిపిందని చెప్పవచ్చు.

# ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు., ఐపీఎస్ ఆదేశాల మేరకు క్షేత్ర స్థాయిలో ముందస్తు భద్రతా తనిఖీలు

ఒంగోలు, అక్టోబర్ 11 :ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, జిల్లాలో శాంతిభద్రతలను పరిరక్షించడంలో భాగంగా మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ యు.సుధాకర్ గారి ఆధ్వర్యంలో జిల్లా పోలీసులు మరియు సిబ్బంది ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా ఒంగోలు టౌన్ ఆర్టీసీ బస్టాండ్,డార్మిటరీ, న్యూ మార్కెట్,ఓల్డ్ మార్కెట్,ప్రజారద్దీ ఎక్కువగా ఉండే ఇతర ప్రాంతాలలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. పేలుడు పదార్థాలను కనుగొనేందుకు ప్రత్యేక శిక్షణ పొందిన జాగిలం–చీత సహాయంతో డాగ్ స్క్వాడ్ తనిఖీలు నిర్వహించారు. గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణాను గుర్తించడానికి, అనుమానాస్పద వ్యక్తులను పరిశీలించడానికి టాస్క్ ఫోర్స్ అధికారులు, స్పెషల్ పార్టీ సిబ్బంది కీలకంగా వ్యవహరించారు. ఒంగోలు ఆర్టీసీ బస్టాండ్ మరియు పార్శిల్ సెంటర్లలో పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రయాణీకుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలలో అనుమానాస్పద వస్తువులు, అపరిచిత లగేజీలను గుర్తించేందుకు బస్టాండ్ ఆవరణ, పరిసర ప్రాంతాలను తనిఖీ చేశారు. అనుమానం కలిగిన ప్రయాణీకుల బ్యాగులను ప్రత్యేకంగా తెరిపించి చెక్ చేశారు.

# కాంగ్రెస్ నాయకుల వేధింపుల కారణంగా బీజేపీ నాయకుడి ఆత్మహత్య

## - మధుకర్ కుటుంబానికి బిజెపి పార్టీ అండగా నిలుస్తుంది
## - కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్





మంచిర్యాల (ఆకాంక్ష) : కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నీల్వాయి గ్రామానికి చేరుకుని, కాంగ్రెస్ నాయకుల వేధింపుల కారణంగా ఆత్మహత్య చేసుకున్న బీజేపీ మండల అధ్యక్షుడు ఏట మధుకర్ మృతిని కుటుంబ సభ్యులను కలసి పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. బండి సంజయ్ మధుకర్ కుటుంబానికి మద్దతుగా నిలవడంతో పాటు, బీజేపీ పార్టీ తరఫున అన్ని విధాలుగా ఆర్థిక, సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. మధుకర్ మృతిని ఆత్మహత్యగా చూడడం లేదు. ఇది కాంగ్రెస్ నాయకుల చేత జరిగిన హత్య అని భావిస్తున్నామని అన్నారు. బీజేపీ నాయకులు ఆత్మహత్యకు పాల్పడరని పేర్కొన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ నేతల రాజకీయ విధానంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, మధుకర్ మృతికి పాల్పడ్డ వారిని 48 గంటల్లో అరెస్ట్ చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.నిందితులను అరెస్ట్ చేయకపోతే హైదరాబాద్‌లోని డీజీపీ ఆఫీసు,రామగుండం సీపీ కార్యాలయాలను ముట్టడిస్తామని స్పష్టం చేశారు.సంజయ్ పర్యటనలో బీజేపీ జిల్లా, మండల నేతలు, యువనేతలు కుటుంబానికి మద్దతుగా పాల్గొన్నారు. కుటుంబ సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు. స్థానిక ప్రజలు, రాజకీయ వర్గాలు ఈ సంఘటనపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పోలీసు వర్గాలు కేసు దర్యాప్తు ప్రారంభించాయని న్యాయ పరిష్కారం కోసం చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రాజకీయ విశ్లేషకులు ఈ ఘటన రాజకీయ పరిణామాలను మరింత ఉద్రిక్తతకు దారితీస్తుందనే అభిప్రాయంలో ఉన్నారు.

# ఘనంగా ఎంఆర్ సిబి 13 వ వార్షికోత్సవ వేడుకలు



వరంగల్,/వర్ధన్నపేట/ అక్టోబర్ 11 (ఆకాంక్ష న్యూస్):హైదరాబాద్ చందానగర్ లోని ఎం ఆర్ సి బి 13 వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్సీబీ చైర్మన్ డా.తక్కలపల్లి సత్యనారాయణ రావు, డైరెక్టర్ మట్టపల్లి మోహన్ రావు,ఎమ్మార్సీబి సిబ్బందితో కలిసి ఎం ఆర్ సి బి ఫౌండర్ మట్టపల్లి వాసుదేవారావు కేక్ కట్ చేసి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం కస్టమర్లు, శ్రేయోభిలాషులు, బంధుమిత్రులు యాజమాన్యానికి శాలువా కప్పి ఘనంగా సన్మానం చేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ తక్కలపల్లి సత్యనారాయణ రావు మాట్లాడుతూ చందానగర్లో ఎమ్మార్సీబీ ని నెలకొల్పి 12 సంవత్సరాలు పూర్తి చేసుకుని 13వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా కస్టమర్లకు, బంధు మిత్రులకు, శ్రేయోభిలాషులకు 13వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తన 25 సంవత్సరాల ప్రస్థానాన్ని గుర్తు చేసుకున్నారు.మాది వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామమని, హైదరాబాద్ కు రాకముందు గ్రామంలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించే వాడినని తెలిపారు. అప్పుడు వ్యవసాయం కలిసి రాకపోవడంతో 25 సంవత్సరాల క్రితం హైదరాబాద్ కు రావడం జరిగిందని తెలిపారు. మొదటగా నల్లకుంటలో ఎమ్మార్సీబి లో 12 సంవత్సరాలు మేనేజ్ మెంట్ చేసిన తరువాత చందానగర్లో ఎమ్మార్సీబీని ప్రారంభించడం జరిగిందన్నారు.ఇక్కడ ఎం ఆర్ సి బి ప్రారంభించి 12 సంవత్సరాలు పూర్తయిందని తెలిపారు.25 సంవత్సరాల ప్రయాణంలో ఎమ్మార్సీబీలో పనిచేసిన వారికి శిక్షణ ఇస్తూ సుమారు 25 షాపులు పెట్టించి వారి కాళ్లపై వాళ్లు నిలబడే విధంగా ప్రోత్సహించడం జరిగిందన్నారు.మన నగరం అవార్డుతో పాటు డాక్టరేట్ పొందడం సంతోషకరమన్నారు. 40 సంవత్సరాల క్రితమే ఉత్తమ రైతుగా అవార్డు తీసుకున్నానని, ఇప్పటికి రసాయన ఎరువులు వాడకుండా మా స్వగ్రామం ఇల్లంద లో వ్యవసాయం చేస్తున్నానని తెలిపారు. కస్టమర్లకు నాణ్యమైన ఆహారం అందించేందుకు ఎప్పుడు ముందు వరుసలో ఉంటానని తెలిపారు. ఎం ఆర్ సి బి లో ఎలాంటి అనుభవం లేని నాకు అన్ని తానై వాసుదేవరావు, కస్టమర్లు అందించిన ప్రోత్సాహం ఎప్పటికీ మరువలేనిదని అన్నారు.వీరితోపాటు మట్టపెల్లి మోహన్ రావు, ఎం ఆర్ సి వి సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# మురుగు నీటిలో నిరసన...

## - ప్రభుత్వ నిర్లక్ష్యంపై గ్రామస్థుల ఆగ్రహం



చిగురుమామిడి,అక్టోబర్ 11 (ఆకాంక్ష): చిగురుమామిడి మండలంలోని చిన్నముల్కనూర్ గ్రామంలో మురుగు నీరు పేరుకుపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ పంచాయతీ అధికారులు, ప్రజా ప్రతినిధులు పలు సార్లు విన్నవించినప్పటికీ సమస్యను పట్టించుకోకపోవడంతో ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ నిర్లక్ష్యంపై గ్రామస్థుడు వంగపల్లి రవి వినూత్న నిరసనకు దిగారు. దుర్గమ్మ తల్లి గుడి ముందు కాసేపటినుంచి చెదురుమదురు మురుగు నీటిలో బొర్లుతూ కూర్చుని నిరసన తెలిపారు.వివరాల ప్రకారం..గత కొన్ని నెలలుగా చిన్నముల్కనూర్ గ్రామంలోని ప్రధాన వీధులు, గుడి పరిసర ప్రాంతాలు, అంగన్‌వాడీ సమీపంలో మురుగు నీరు నిలిచి పోవడం ప్రజలకు తలనొప్పిగా మారింది. వర్షాలు పడినప్పుడు పరిస్థితి మరింత దారుణమవుతోంది. మురుగు నీటితో కూడిన దుర్వాసన, దోమలు, ఈగల సమస్యలు పెరిగి, చిన్న పిల్లలు, వృద్ధులు తరచుగా జబ్బులు పడుతున్నారు. గ్రామస్థులు పలుమార్లు పంచాయతీ కార్యాలయానికి వెళ్లి ఫిర్యాదు చేసినా, అధికారులు "రేపు చేస్తాం, బడ్జెట్ లేదు" అంటూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా వంగపల్లి రవి అనే యువకుడు మాట్లాడుతూ...గ్రామంలో మురుగు నీరు నడుమనే జీవిస్తున్నాం. పంచాయతీ సిబ్బంది రోజూ వస్తారు కానీ ఎవరూ పనిని పట్టించుకోవడం లేదు. ఎన్నిసార్లు చెప్పిన వినిపించు కోకపోతే ఇక ఇలా మురుగు నీటిలో కూర్చోవడం తప్ప ఏం చేయగలం?" అని ప్రశ్నించారు. ఆయన చర్యకు గ్రామ ప్రజలంతా మద్దతు తెలిపారు.చిన్నముల్కనూర్ గ్రామంలోని దుర్గమ్మ తల్లి గుడి ముందు పరిస్థితి దయనీయంగా ఉంది. పక్కన పిల్లలు ఆడుకునే ప్రదేశం, భక్తులు వచ్చే మార్గం మొత్తం మురుగు నీటితో నిండిపోయి దుర్వాసనతో ఊపిరాడడం లేదు. కొందరు గ్రామస్తులు మాస్కులు వేసుకుని వెళ్లే స్థితి ఏర్పడింది.మాకు వాగ్దానం చేసి ఎన్నికల్లో ఓట్లు తీసుకున్నారు. ఇప్పుడు మన కష్టాలు ఎవరికీ కనిపించడం లేదు. గ్రామ పంచాయతీ అధికారి వస్తే ఒక రౌండ్ వేసి వెళ్లిపోతారు. మురుగు నీరు, దోమలు, దుర్వాసన, ఎలుకలు ఇవన్నీ మన రోజువారీ జీవితంలో భాగమైపోయాయి. పిల్లలు స్కూల్‌కి వెళ్తున్నప్పుడు కూడా ఈ నీటిలోంచే వెళ్లాల్సి వస్తోందని సుజాత అనే మహిళ ఆవేదన వ్యక్తం చేశారు.

**ప్రజల ఆరోగ్యంపై ముప్పు....**

గ్రామంలో పేరుకుపోయిన మురుగు నీటితో డెంగ్యూ, వైరల్ ఫీవర్ కేసులు పెరుగుతున్నాయి. స్థానిక ఆరోగ్య సిబ్బంది కూడా పలు సార్లు పంచాయతీకి నివేదికలు పంపించినా, శుభ్రత పనులు నిలిచిపోయాయి. చెత్త డంప్‌యార్డ్ లేకపోవడం వల్ల ప్లాస్టిక్ వ్యర్థాలు కూడా అదే మురుగు నీటిలో కలుస్తున్నాయి. ఫలితంగా వాతావరణం దుర్వాసనతో నిండిపోతోంది.దీంతో సర్కార్‌పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామ ప్రజలు ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సంక్షేమం పేరుతో బడ్జెట్ కేటాయింపులు చేసినా వాటి వాడకం ఎక్కడుంది? మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, గ్రామశుభ్రత కార్యక్రమాలు ఎక్కడ అమలవుతున్నాయి? పంచాయతీ సిబ్బంది కళ్లముందే మురుగు నీరు నిలిచిపోయినా ఎవరూ కదలడం లేదు" అంటూ కొంతమంది యువకులు మండిపడ్డారు.అయితే పురపాలక, గ్రామ పంచాయతీ శాఖలు గ్రామాల అభివృద్ధి కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని చెబుతున్నాయి. కానీ చిన్నముల్కనూర్ వంటి గ్రామాల్లో మాత్రం ప్రజలు ఇంకా మురుగు నీటిలో జీవించాల్సి వస్తోంది. గ్రామంలోని ప్రజా ప్రతినిధులు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**నిరసనకు మద్దతు...**

వంగపల్లి రవి నిరసన చూసి గ్రామంలోని యువత, మహిళలు కూడా ఆందోళనలో పాల్గొన్నారు.ఇక మాకు సహనం లేదు. ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోకపోతే రహదారులు మూసేస్తాం, ముట్టడిస్తాం" అంటూ హెచ్చరించారు. కొంతమంది స్థానికులు సేకరించిన మురుగు నీటి ఫోటోలు, వీడియోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

**ప్రభుత్వ వైఫల్యం స్పష్టమవుతోంది...**

గ్రామీణ అభివృద్ధి పేరుతో కోట్ల రూపాయలు కేటాయించినా, వాటి ప్రభావం నేలమీద కనిపించడం లేదు. పంచాయతీ కార్యాలయాల్లో బిల్లులు, కాంట్రాక్టులు మాత్రమే చర్చనీయాంశం అవుతున్నాయి. ప్రజల సమస్యలు మాత్రం పట్టించుకోబడడం లేదు. మురుగు నీటి నిర్వహణ, డ్రైనేజీ వ్యవస్థల కోసం ఉన్న నిధులు సరిగా వినియోగించకపోవడం వల్ల ప్రజలు ఇలాంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు.చిన్నముల్కనూర్‌లో ఈ ఘటన మరోసారి ప్రభుత్వ విధానాలపై ప్రశ్నలు లేవనెత్తింది. స్థానిక ప్రజలు మా సమస్యలు పత్రికల్లో వచ్చినప్పుడు మాత్రమే అధికారులు కదులుతున్నారు. పేద ప్రజల ప్రాణాలు, ఆరోగ్యం ఎవరికీ పట్టడం లేదు" అని ఆవేదన వ్యక్తం చేశారు.

**అధికారుల స్పందన...**

ఈ ఘటనపై కొందరు అధికారులు స్పందిస్తూ "గ్రామంలో మురుగు నీటి సమస్యను పరిష్కరించేందుకు త్వరలో చర్యలు తీసుకుంటాం. డ్రైనేజీ మార్గం మూసుకుపోవడంతో నీరు నిలిచి పోయింది. తాత్కాలికంగా మురుగు నీటిని పంప్ చేసి తొలగిస్తాం" అని తెలిపారు. అయితే గ్రామ ప్రజలు ఈ హామీపై నమ్మకం చూపడం లేదు. "ఇలాంటి మాటలు మేము పదిసార్లు విన్నాం'' అంటూ గ్రామస్థులు వ్యాఖ్యానించారు.చిన్నముల్కనూర్ గ్రామంలో మురుగు నీరు, చెత్త, దుర్వాసనతో ప్రజల జీవనం అస్తవ్యస్తమైపోయింది. ప్రభుత్వ అధికారులు, పంచాయతీ సభ్యులు తమ బాధ్యతను గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రజా ఆరోగ్యం కాపాడాలంటే సమస్యను చిన్నగా కాక పెద్ద సమస్యగా తీసుకోవాలి. లేకపోతే గ్రామాల్లో ఇలాంటి నిరసనలు పెరుగుతాయని గ్రామస్థులు హెచ్చరిస్తున్నారు.

# విద్యార్థులు అహర్నిశలు కష్టపడి చదివితే బంగారు భవిష్యత్తు

## - బసవతారకం హాస్పిటల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కూరపాటి కృష్ణయ్య







కామారెడ్డి అక్టోబర్ 11 , (ఆకాంక్ష న్యూస్): విద్యార్థులు ప్రణాళిక ప్రకారం అహర్నిశలు కష్టపడి చదివితే బంగారు భవిష్యత్తు ఉంటుందని బసవతారకం హాస్పిటల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కూరపాటి కృష్ణయ్య అన్నారు. మెడిసిటీ ఇనిస్ట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ ఆవరణలో ఏర్పాటుచేసిన స్నాతకోత్సవంలో ముఖ్య అతిథిగా హాజరైన బసవతారకం హాస్పిటల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ చేతుల మీదుగా కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండలం మాందాపూర్ గ్రామానికి చెందిన అల్వాల సాగర్ ఎంబిబిఎస్ పట్టాను అందుకున్నాడు. ఇక విధ్యార్థి సామాన్య మధ్యతరగతి బీడీలు చుట్టే అల్వాల శ్రీనివాస్- రేవతిల కుమారుడు సాగర్. ఎంబిబిఎస్ పట్టానందుకున్న సాగర్ గురువుల సూచనలను పాటించి తల్లిదండ్రుల కష్టాన్ని తెలుసుకొని గ్రామానికి మంచి పేరు తేవాలన్న తపనతో భవిష్యత్తును చక్కదిద్దుకోవాలని కష్టపడి చదివి డాక్టర్ పట్టాను సాధించాడు. దీనితో గ్రామ ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు పట్టా సాధించిన సాగర్ ను అభినందించారు. ఇక పట్టానందుకున్న సాగర్ కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని శ్రీ నవ భారతి విద్యాలయంలో ఒకటో తరగతి నుంచి ఏడవ తరగతి వరకు చదివాడు. బీబీపేట్ మండలం మందాపూర్ గ్రామంలోని స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో ఎనిమిదో తరగతి నుంచి పదో తరగతి వరకు చదివాడు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సాందీపని జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివాడు. మెడిసిటీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ యూనివర్సిటీలో ఎంబిబిఎస్ చదువు పూర్తి చేసి పట్టాను అందుకున్నాడు.

# నేడు యద్దనపూడిలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

## - ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఏలూరి పిలుపు

యద్దనపూడి మండల జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఆదివారం ఉదయం 8 గంటల నుంచి ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని,పర్చూరు నియోజకవర్గ ప్రజల ఆరోగ్య సంక్షేమం కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. ఏలూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, నోవా అగ్రి గ్రూప్, గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ సంయుక్తంగా, శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహిస్తుమన్నారు. కంటి పరీక్షలతో పాటు బిపి, షుగర్, రక్త పరీక్షలను కూడా ఉచితంగా నిర్వహించనున్నారు. కంటి పరీక్షల అనంతరం అవసరమైన వారికి నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో ఉచిత శస్త్రచికిత్సలు అందించనున్నట్లు తెలిపారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వసతి, తాగునీరు, భోజనం వసతి ఏర్పాట్లు చేశారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఏలూరి విజ్ఞప్తి చేశారు.తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రజలకు సేవ చేయాలని ఎమ్మెల్యే ఏలూరి పిలుపునిచ్చారు.




## ఫోన్ పోతే.. సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ లో ఫిర్యాదు చేయండి : వరంగల్ పోలీస్

వరంగల్ మట్టెవాడ పోలీస్,అక్టోబర్ 11(ఆకాంక్ష న్యూస్): మట్టెవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో సెల్ ఫోన్ యజమానులు పోగొట్టుకున్న సెల్ ఫోన్ల స్వాధీనంకు సంబంధించి మట్టెవాడ పోలీసుల ఆధ్వర్యంలో సెల్ ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోగొట్టుకున్న సెల్ ఫోన్ల ఆచూకీ కనుగొని పోలీస్ స్వాధీనం చేసుకున్న దాదాపు 6,80,000/- విలువ కలిగిన 32 సెల్ ఫోన్ల ను వరంగల్ ఏసిపి గారి చేతులమీదుగా సెల్ ఫోన్ యజమానులకు అందజేశారు.

## బీజేపీలో చేరిన కాంగ్రెస్ పార్టీ కంచనపల్లి పిఎసి యస్ డైరెక్టర్



జనగాం, రఘునాథపల్లి అక్టోబర్ 11 (ఆకాంక్ష న్యూస్) : రఘునాథపల్లి మండల కేంద్రంలోని ఖిలాషాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సింగిల్ విండో డైరెక్టర్ మేడిపల్లి వెంకటేశ్వర్లు భారతీయ జనతా పార్టీలో చేరారు. జనగామ జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సౌడ రమేష్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై, గ్రామాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని బిజెపిలో చేరుతున్నారని, అలాగే బీసీ రిజర్వేషన్ పై కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న మోసపూరిత వైఖరికి నిరసనగా బీసీలు కాంగ్రెస్ పార్టీని వీడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పుప్పాల వేణు, జిల్లా ఉపాధ్యక్షులు కావటి ముత్యాలు, జిల్లా కార్యదర్శి వల్లాల వెంకటేష్, మండల ప్రధాన కార్యదర్శి ఉడుత రంజిత్ యాదవ్, కట్ల సదానందం తదితరులు పాల్గొనడం జరిగింది.

## బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారలు మానుకోవాలి

### - గిరగాని కుమారస్వామి గౌడ్




జనగామ జిల్లా/ పాలకుర్తి అక్టోబర్, 11 (ఆకాంక్ష న్యూస్) : పాలకుర్తి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్ మాట్లాడుతూ ..బీఆర్ఎస్ నాయకులు నిన్న కాంగ్రెస్ పార్టీపై చేసిన అసత్య ప్రచారాలను వారి తీవ్రంగా ఖండించారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఇచ్చిన హామీలు అమలు చేయలేని ఘనత మీ.. కేసీఆర్ కే దక్కుతుందన్నారు.మంత్రిగా ఉండి పాలకుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలని అసమర్ధ నాయకుడు మీ ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్క పేదవాడికి న్యాయం జరుగుతుందన్నారు.ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాని కే దక్కుతుందన్నారు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు...కార్యక్రమంలో, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దాడి చేసిన న్యాయవాదిపైపై దేశద్రోహం కేసు నమోదు చేయాలి

### అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి (ఆకాంక్ష న్యూస్)అక్టోబర్ 11 : భారతదేశ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్. గవాయి పై అడ్వకేట్ రాకేష్ కిషోర్ షూ విసిరేసి దాడి చేసినందుకు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం పైన జరిగిన దాడిగానే బావిస్తూన్నామని , అతనిపై దేశద్రోహం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య డిమాండ్ చేశారు. మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు మంగళపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో. చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పుల్ల మల్లయ్య మాట్లాడుతూ. భారతదేశ అత్యున్నతమైన సుప్రీంకోర్టులో చీఫ్ జస్టిస్ బిఆర్.గవాయి పైకి అడ్వకేట్ రాకేష్ కిషోర్ షూ విసిరి దాడికి ప్రయత్నించడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు . భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్.గవాయి పై దాడికి పాల్పడిన ఢిల్లీ కోర్టు న్యాయవాది రాకేష్ కిశోర్ పై దేశ ద్రోహం కేసు పెట్టి, అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని అన్నారు. ఈ సంఘటనను అంబేద్కర్ యువజన సంఘం మండల కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు . నిమ్న జాతి వర్గానికి చెందిన వ్యక్తి భారత సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ గా పని చేయడం గిట్టని మతోన్మాది ఉన్నత వర్గానికి చెందిన వ్యక్తి అని తెలిపారు. సిజెఐ బిఆర్ గవాయి పై ఇలాంటి మతోన్మాద ఉన్నత చదువులు చదివిన రాకేష్ కిషోర్ అనే అడ్వకేట్ సభ్య సంస్కారం లేకుండా షూ విసిరి అవమాన పర్చిన అడ్వకేట్ ఆ వృత్తికే గౌరవం లేకుండా చేశాడన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించి ముఖ్యంగా దీనికి భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర రక్షణ శాఖ మంత్రి అమిత్ షా ఈ సంఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ తమ పదవులకు రాజీనామా చేసి ప్రపంచంలో కెల్లా అతిపెద్ద ప్రజాస్వామ్య భారత రాజ్యాంగాన్ని కాపాడుతామని నిరూపించు కోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో. అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి రాజేందర్, మండల నాయకులు వంతడుపుల సారంగపాణి, జీడి సంపత్, బండారి రాజు, అంబేద్కర్ యువజన సంఘం మొగుళ్ళపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు బండారి కుమార్, బండారి బిక్షపతి, చెరిపెల్లి సురేందర్, బండారి రాజయ్య, బండారి పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## మొగుళ్లపల్లి108 అంబులెన్స్ ను తనిఖీ చేసిన జిల్లా మేనేజర్ బానోతు రాజు నాయక్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి (ఆకాంక్ష న్యూస్)అక్టోబర్ 11 : మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో ఉన్నటువంటి 108 అత్యవసర సేవలను అందిస్తున్న అంబులెన్స్ నీ తనిఖీ చేసిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మేనేజర్ బానోతు రాజు నాయక్ తనిఖీ చేయడం జరిగింది. అందులో ఉన్నటువంటి మెడిసిన్స్ మెడికల్ ఎక్విప్మెంట్స్, వర్కింగ్ కండిషన్ చెక్ చేయడం జరిగింది. అదే విధంగా రికార్డ్స్ కూడా తనిఖీ చేయడం జరిగింది. ఇంతకు ముందు అంబులెన్స్ సేవల గురించి సిబ్బందితో చర్చించడం జరిగింది. ఎప్పటికప్పుడు అత్యవసర మెడిసిన్స్ అంబులెన్సులో అందుబాటులో ఉంచుకొని ఫోన్ రాగానే వెంటనే బయలుదేరాలని సూచిస్తూ. మండల ప్రజలకు అందుబాటులో ఉండాలని, సిబ్బందికి సూచనలు చేయడం జరిగింది. అదేవిధంగా సీజనల్ వ్యాధులు సోకకుండా తీసుకోవలసినటువంటి జాగ్రత్తగా గురించి కూడా వివరించడం జరిగింది. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు 108 ద్వారా ఆసుపత్రికి వెళ్లాలని 108 సిబ్బందికీ జిల్లా మేనేజర్ రాజు నాయక్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ రాజు, పైలెట్ శ్రీను పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం తాతయ్య

(ఆకాంక్ష న్యూస్)



జగ్గయ్యపేట: అక్టోబర్ 11 : జగ్గయ్యపేట మండలం, గండ్రాయి గ్రామంలో రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి కొఠారు సత్యనారాయణ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాహన మిత్ర ఆటో ర్యాలీ లో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మరియు అన్న నందమూరి తారక రామారావు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజాప్రయోజన కార్యక్రమాలను ప్రశంసిస్తూ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజల కోసం సమన్వయంతో పనిచేస్తూ అభివృద్ధి మరియు సంక్షేమం అనే రెండు రెక్కలతో ఆంధ్రప్రదేశ్‌ను ముందుకు నడిపిస్తున్నారు. వాహన మిత్ర పథకం ద్వారా ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు భరోసా, గౌరవం, ఆర్థిక స్థిరత్వం కల్పిస్తోంది.




## జనగామ జిల్లాగా ఏర్పడి సరిగ్గా 10 ఏళ్ళు

జనగామ టౌన్:అక్టోబర్11(ఆకాంక్ష న్యూస్): జనగామ జిల్లా ఏర్పడి నేటి శనివారంతో సరిగ్గా 10 ఏళ్ళు అక్టోబర్ 11,2016నజనగామ జిల్లాగా ఏర్పడింది.500 రోజుల ఉద్యమం,250రోజుల నిరాహార దీక్షలు,80రోజులపాటు144సెక్షన్ అమలు చేసి వందలాది మంది ఉద్యమకారులను అరెస్టులు,నిర్బంధాలకు గురి చేశారు తెలంగాణ ఉద్యమాన్ని తలపించేలా సబ్బండ వర్గాలు ఏకమై చేసిన జిల్లా ఉద్యమానికి తలగి నాటి ప్రభుత్వం జనగామ జిల్లాను ప్రకటించి ఇక్కడి ప్రజల ఆకాంక్షను నెరవేర్చింది.

## మొగుళ్లపల్లి108 అంబులెన్స్ ను తనిఖీ చేసిన జిల్లా మేనేజర్ బానోతు రాజు నాయక్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి (ఆకాంక్ష న్యూస్) అక్టోబర్ 11 : మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో ఉన్నటువంటి 108 అత్యవసర సేవలను అందిస్తున్న అంబులెన్స్ నీ తనిఖీ చేసిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మేనేజర్ బానోతు రాజు నాయక్ తనిఖీ చేయడం జరిగింది. అందులో ఉన్నటువంటి మెడిసిన్స్ మెడికల్ ఎక్విప్మెంట్స్, వర్కింగ్ కండిషన్ చెక్ చేయడం జరిగింది. అదే విధంగా రికార్డ్స్ కూడా తనిఖీ చేయడం జరిగింది. ఇంతకు ముందు అంబులెన్స్ సేవల గురించి సిబ్బందితో చర్చించడం జరిగింది. ఎప్పటికప్పుడు అత్యవసర మెడిసిన్స్ అంబులెన్సులో అందుబాటులో ఉంచుకొని ఫోన్ రాగానే వెంటనే బయలుదేరాలని సూచిస్తూ. మండల ప్రజలకు అందుబాటులో ఉండాలని, సిబ్బందికి సూచనలు చేయడం జరిగింది. అదేవిధంగా సీజనల్ వ్యాధులు సోకకుండా తీసుకోవలసిన టువంటి జాగ్రత్తగా గురించి కూడా వివరించడం జరిగింది. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు 108 ద్వారా ఆసుపత్రికి వెళ్లాలని 108 సిబ్బందికీ జిల్లామేనేజర్ రాజు నాయక్ సూచించారు. ఈ కార్యక్రమం లో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ రాజు, పైలెట్ శ్రీను పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

### - ఎంఆర్‌పిఎస్ మొగుళ్లపల్లి మండల ఇంచార్జ్ రేణుకుంట్ల సంపత్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి (ఆకాంక్ష న్యూస్)అక్టోబర్ 11 : మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎంఆర్‌పిఎస్ మండల ఇంచార్జ్ రేణుకుంట్ల సంపత్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ బిఆర్ గావాయి పై దాడిచేయడం యావత్తు దళిత జాతి పై దాడి జరిగిందని. దాడి చేసిన వారి పై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకొని ఎస్సి /ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇందుకు నిరసనగా ఈ నెల 13వ తేదీన భూపాలపల్లి లో కలెక్టరెట్ ముట్టడిని జయప్రదం చేయాలని మొగుళ్లపల్లి మండలంలోని అన్ని గ్రామాలనుండి అధిక సంఖ్యలో పాల్గొని కలెక్టర్ ముట్టడిని జయప్రదం చేయాలని అయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు. సారంగపాణి జీడి సంపత్ మంగళపెల్లి శ్రీనివాస్ మొగిలి తదితరులు పాలుగోన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల పై రాష్ట్ర ప్రభుత్వానికి ఈసీ లేఖ

ఎన్నికలను వాయిదా వేయాలని హైకోర్టు చెప్పలేదని, ఎన్నికల నిర్వహణ పై స్పష్టత ఇవ్వాలని ప్రభుత్వానికి లేఖ రాసిన ఈసీ.. త్వరగా స్పందించి సమాధానమివ్వాలని ప్రభుత్వాన్ని కోరిన ఈసీ.. సర్కార్ ఒప్పుకుంటే 50శాతం రిజర్వషన్లతో ఎన్నికలు నిర్వహించే యోచనలో ఎన్నికల కమీషన్..ఈనెల 15న కేబినెట్ మీటింగ్ అనుకున్న సీఎం రేవంత్ రెడ్డి..కేబినెట్ మీటింగ్ తరువాత ఈసీకీ సమాధానం ఇచ్చే ఆలోచనలో ఈసీ

# ఆరోగ్యం



## రాత్రి పడుకునే ముందు ఈ పదార్థం తింటే చాలు

# ఇక రేస్ గుర్రమే!

ప్రతి ఒక్కరి వంటగదిలో ఉండే వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో అనేక వ్యాధులను నయం చేసుకోవచ్చు. అలాంటి ఒక సుగంధ ద్రవ్యమే లవంగం. దీనిని ఆయుర్వేదంలో ఒక అద్భుతమైన మూలకంగా పరిగణిస్తారు. ఈ లవంగం వలన అనేక ప్రయోజనాలు దొరుకుతాయి. శరీరానికి వీటి వల్ల అనేక మేలు జరుగుతుంది. చాలా మంది కూరల్లో ఇవి వస్తే తీసి పడేస్తారు. కానీ వీటిని తినడం వల్ల అనేక వైరల్ వ్యాధుల బారి నుంచి తప్పించుకోవచ్చు. అయితే ఈ స్టోరీలో లవంగాల వలన ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు దొరుకుతాయి? వీటిని ఏ విధంగా వినియోగించాలి అనేది తెలుసుకుందాం.

**జీర్ణ సమస్యల నుంచి ఉపశమనానికి**

ఎన్నో సంవత్సరాలుగా లవంగాలను ఆయుర్వేదంలో గొప్ప ఔషధంగా వినియోగిస్తున్నారు. లవంగాలను రాత్రి పడుకునే ముందు రెండు లవంగాలు తీసుకుంటే జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం పొందొచ్చట. లవంగాలు తీసుకోవడం వలన జీర్ణక్రియ మెరుగుపడుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దీంతో పాటు గ్యాస్, అజీర్తి, కడుపు ఉబ్బరం వంటి సమస్యల బారి నుంచి బయటపడొచ్చు. జలుబు, దగ్గు నుంచి ఉపశమనం లవంగాలలో యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు చాలా ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంపొందిస్తాయి. అలాగే జలుబు, దగ్గు వంటి సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. దగ్గు, జలుబు కారణంగా ఎవరైనా బాధపడితే లవంగాలు తీసుకోవడం వలన భారీగా ఉపయోగం పొందొచ్చని ఆరోగ్య నిపుణులతో పాటు, ఆయుర్వేద నిపుణులు కూడా సూచిస్తున్నారు.

చిగుళ్ల సమస్య పరిష్కారానికి లవంగంలో యూజినాల్ అనే పదార్థం ఉంటుంది. ఇది పంటి నొప్పి, చిగుళ్ల వాపు వంటి సమస్యలను దూరం చేస్తుంది. అందుకే చాలా మంది టూత్ పేస్ట్‌లో లవంగాలు ఉన్న పేస్ట్‌ను తీసుకోవడానికి ఇష్టపడుతుంటారు. వీటిని తీసుకోవడం వలన దంతాలకు మంచి ఉపయోగాలు కలుగుతాయి.

**నిద్ర మెరుగుపడుతుంది**

లవంగాలను తీసుకోవడం వలన నాడీ వ్యవస్థ ప్రశాంతంగా ఉంటుంది. దీని కారణంగా రక్త ప్రసరణ సరిగ్గా జరగడంతో పాటు నిద్ర కూడా మంచిగా పడుతుంది. దీంతో ఆరోగ్యం కూడా బాగుంటుంది. అందుకే రాత్రుళ్ళు రెండు లవంగాలు వేసుకొని పడుకోవడం వలన నిద్ర మంచిగా పడుతుందని వైద్యులు చెబుతుంటారు.

## బీట్‌రూట్ ఇడ్లీ..



ఇడ్లిలలో చాలా రకాలు ఉటాయి. ప్రతి ఒక్కరికి ఇవి ఎంతో ఇష్టమైన అల్పాహారం. వీటిని చేసుకోవడం కూడా సులభం. అలాగే సులువుగా అరిగిపోతాయి కూడా. అయితే మీరెప్పుడైనా బీట్‌రూట్ ఇడ్లీలు తిన్నారా? ఇవి అచ్చం గులాబీ పువ్వుల మాదిరిగానే ఉంటాయి. వీటిని చేసుకోవడం కూడా చాలా సులభమైన ప్రక్రియ. ఈ స్టోరీలో మేము బీట్‌రూట్ ఇడ్లీ ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి అనేది తెలుసుకుందాం.

కావలసిన పదార్థాలు: బియ్యం - రెండు కప్పులు మినపప్పు - ఒక కప్పు బీట్రూట్ - ఒకటి నెయ్యి - ఒక స్పూన్ ఉప్పు - రుచికి సరిపడా

తయారీ విధానం: ఈ బీట్‌రూట్ ఇడ్లీ తయారు చేయడానికి ముందుగా బియ్యం, మినపప్పును విడివిడిగా కడిగి ఆరు గంటల పాటు నానబెట్టుకోవాలి. అలాగే ఒక బీట్‌రూట్ తీసుకొని శుభ్రం చేసుకోవాలి. దానిని చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకొని, మిక్సీలో వేసుకొని మెత్తగా రుబ్బుకోవాలి. ఇప్పుడు నానబెట్టిన బియ్యం, మినపప్పును ఆ గంటల తరువాత మిక్సీలో మెత్తగా రుబ్బుకోవాలి. రెండింటిని కలిపి ఉప్పు వేసి బాగా కలుపుకోవాలి. బీట్రూట్ పేస్ట్‌ను కూడా ఇందులో కలిపి మిశ్రమాన్ని రాత్రిపూట పులియబెట్టాలి. ఆ తరువాత ఇడ్లీ పాత్రలో ఈ బీట్‌రూట్ పేస్ట్ కలిపిన పిండిని పోసుకొని ఉడికించాలి. ఆ తరువాత ఇడ్లీలను తీసుకొని ఓ ప్లేట్‌లో పెట్టుకుంటే బీట్‌రూట్ ఇడ్లీలు సిద్ధమైనట్లే. వీటిని వేడి వేడిగా కొబ్బరి చట్నీతో లేదా సాంబార్‌తో తినొచ్చు.




## గుడ్డుతో అదిరిపోయే స్వీట్ జన్మలో

# మర్చిపోలేని టేస్ట్,ఎలా చేసుకోవాలో తెలుసా?



చాలా మందికి స్వీట్స్ అంటే చాలా ఇష్టం ఉంటుంది. కానీ కొందరు వాటిని తినలేరు. దానికి ఆరోగ్యపరమైన కారణాలు కావొచ్చు, మరికొందరికి వేరే ఇతర సమస్యలు ఉండొచ్చు. కానీ ప్రతి ఒక్కరికీ స్వీట్స్ తినాలనే కోరిక మాత్రం ఉంటుంది. అలాంటి వ్యక్తులు ఈ ఎగ్ స్వీట్ తినొచ్చు. ఇది చేసుకోవడం కూడా చాలా సులభం. ఈ స్టోరీలో ఎగ్ స్వీట్ ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి అనేది వివరించాము, తెలుసుకోండి.

కావలసిన పదార్థాలు: పాలు - 1 లీటరు గుడ్లు - 6 చక్కెర - 200 గ్రాములు (పొడి చేసుకోవాలి) నెయ్యి - తగినంత బాదం - 100 గ్రాములు కుంకుమపువ్వు - 1 వెనీలా ఎసెన్స్ - ఒక స్పూన్ యాలకుల పొడి - ఒక స్పూన్

తయారీ విధానం: ఈ ఎగ్ స్వీట్ తయారు చేయడానికి ముందుగా ఒక లీటర్ పాలను కోవా మాదిరిగా పాకం వచ్చే వరకు బాగా మరిగించాలి. పాలు బాగా చిక్కగా తయారైనప్పుడు స్టవ్ ఆఫ్ చేసుకోవాలి. అలాగే నానబెట్టిన బాదం పప్పు, కప్పు పాలు కలిపి మెత్తగా చేసుకోవాలి. ఇప్పుడు మరొక గిన్నె తీసుకొని అందులో గుడ్లు పగలగొట్టి పోసుకోవాలి. దాంట్లోనే పొడి చక్కెర, కోవా, రుబ్బిన బాదం వేసి మిక్స్ చేసుకోవాలి. చివరగా వెన్నెల ఎసెన్స్, కుంకుమపువ్వు లేదా యాలకుల పొడి మిశ్రమాన్ని కూడా యాడ్ చేయాలి. ఇప్పుడు ఒక కడాయిలో నెయ్యి వేసి బాగా వేడి చేసుకోవాలి. ఆ తరువాత ముందుగా అందులో వేసుకొని చిక్కగా అయ్యే వరకు బాగా ఉడికించుకోవాలి. ఇప్పుడు ఆ మిశ్రమాన్ని దానిలో వేసి చిక్కగా అయ్యే వరకు ఉడికించాలి. ఇప్పుడు కడాయిని పొయ్యి మీద వేసి, కొన్ని నిమిషాల పాటు వేడి చేయాలి. దానిలో ఒక రింగ్ ఉంచి, దానిపై ఈ ప్లేట్ ఉంచి, మూత పెట్టి 40 నుండి 45 నిమిషాలు బేక్ చేసుకోవాలి. తరువాత దించి చల్లారిన తరువాత వేరే ప్లేట్ కు మార్చి, ముక్కలుగా కోసి తినవచ్చు.

# మన పూర్వీకుల చికెన్ కూర ఇలానే చేసుకునేవారట అందుకే వారికి రోగాలు రావు

ఇప్పుడైతే చికెన్‌తో రకరకాల వంటకాలు చేసుకుంటున్నారు. కానీ గతంలో కేవలం చికెన్ కూర మాత్రమే చేసుకునే వారు. మన అమ్మమ్మలు, నానమ్మలకు తెలిసింది అదొక్కటే. అది కూడా చాలా రుచికరమైన పద్ధతిలో, ఆరోగ్యవంతంగా ఎలాంటి ఫ్యాన్సీ మెటీరియల్స్ వినియోగించకుండా ఆ కూరను ప్రిపేర్ చేసుకునే వారు. అయితే అదే పద్ధతిలో మళ్ళీ చికెన్ కూర చేసుకోవాలనుకుంటే ఈ స్టోరీని పూర్తిగా చదవండి. ఈ స్టోరీలో పాతకాలంలో చికెన్ కూడా ఎలా వండుకునేవారో వివరించాము చదవండి.

పూర్వీకుల మాదిరిగా చికెన్ కూర వండడానికి కావాల్సిన పదార్థాలు చికెన్ నూనె ధనియాల పొడి దంచి పెట్టుకున్న గరం మసాలా నూరిన కారం పసుపు దాల్చిన చెక్క ఆవాలు లవంగాలు

పూర్వీకుల మాదిరిగా చికెన్ కూడా వండుకునే విధానం మన పూర్వీకుల మాదిరిగా చికెన్ కర్రీ తయారు చేసుకోవడం చాలా సులభం. అందుకోసం ముందుగా చికెన్‌ను చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి. ఆ చికెన్‌ను ఓ గిన్నెలో తీసుకొని అందులో నూరిన కారం, చిటికెడు పసుపు, ధనియాల పొడి గరం మసాలా వేసుకొని మ్యారినేట్ చేసుకోవాలి.



ఆ తరువాత ఆ చికెన్‌ను ఒక పది నిమిషాలు పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు ఒక మట్టి పాత్ర తీసుకోవాలి. ఆ మట్టి పాత్రలో నూనె పోసుకోవాలి. నూనె వేగాక అందులో దాల్చిన చెక్క, లవంగాలు, ఆవాలు, వేసుకోవాలి. అవి కాస్త వేగాక.. అందులో ముందుగా మ్యారినేట్ చేసి పెట్టుకున్న చికెన్ వేసుకొని మొత్తం కలుపుకోవాలి.

చికెన్ నుంచి నీరు ఊరాక, అందులో చికెన్ వండడానికి సరిపడా నీళ్లు వేసుకొని మూత పెట్టుకోవాలి. చికెన్ బాగా ఉడికాక అందులో రుచికి సరిపడా ఉప్పు వేసుకొని మరో అయిదు నిమిషాల పాటు బాగా ఉడికించుకోవాలి. ఆ తరువాత దానిపై కొత్తిమీర చల్లుకుంటే పూర్వీకుల స్టైల్‌లో చికెన్ కూర సిద్ధమైనట్లే.

# ఆల్ టైం ఫేవరెట్ చికెన్ లాలీపాప్,రెస్టారెంట్ స్టైల్‌లో సింపుల్‌గా ఇలా చేసుకోండి



రెస్టారెంట్‌లకు వెళ్తే కచ్చితంగా ప్రతి ఒక్కరూ మొట్టమొదటిగా అడిగేది చికెన్ లాలీపాప్. ఇది తినడానికి చాలా రుచికరంగా ఉంటుంది. కానీ దీనిని చేసుకోవడం మాత్రం ఎవరికీ రాదు. అలాంటి వారికోసమే ఈ స్టోరీ. ఈ కథనంలో మేము రెస్టారెంట్ స్టైల్‌లో చికెన్ లాలీపాప్ ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి అనేది ఈ స్టోరీలో వివరించాము. ఈ స్టోరీని పూర్తిగా చదివి, మీ ఇంట్లోనే చికెన్ లాలీపాప్‌ను సులభంగా చేసుకోండి.

చికెన్ లాలీపాప్ తయారీకి కావాల్సిన పదార్థాలు చికెన్ ముక్కలు (డ్రమ్‌స్టిక్స్ లేదా వింగ్స్) వెల్లుల్లి రెబ్బలు ఇంజు పసుపు కారం పొడి గరం మసాలా కొత్తిమీర ఉప్పు మిరియాల పొడి.

సోయా సాస్ వినెగర్ కార్న్ ఫ్లోర్ బ్రెడ్ క్రంబ్స్ వేయించడానికి సరిపడా నూనె.నూనె బాగా వేడైన తరువాత మెరినేట్ చేసిన చికెన్ ముక్కలను ముందుగా బ్యాటర్‌లో ముంచి, ఆ తర్వాత బ్రెడ్ క్రంబ్స్‌లో రోల్ చేసి, వేడి నూనెలో వేసి గోల్డెన్ బ్రౌన్ కలర్ వచ్చే వరకు వేయించండి. ఆ తరువాత వేడి వేడి లాలీపాప్‌లను టమాటో సాస్ లేదా చిలి సాస్‌తో సర్వ్ చేయండి. అంతే ఎంతో రుచికరమైన రెస్టారెంట్ స్టైల్ చికెన్ లాలీపాప్ సిద్ధమైనట్లే.

# సినిమా న్యూస్



## మళ్లీ అదే తప్పు చేస్తున్న శ్రీ లీల.. టెన్షన్ లో ఫ్యాన్స్!

శ్రీ లీల.. టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో యంగ్ హీరోయిన్ గా పేరు సొంతం చేసుకున్న ఈమె.. ఇప్పుడు భాషతో సంబంధం లేకుండా వరుస అవకాశాలు అందుకుంటూ బిజీగా మారిపోయింది. వరుస అవకాశాలు అయితే వస్తున్నాయి కానీ సక్సెస్ రేట్ మాత్రం నిల్ అని చెప్పడంలో సందేహం లేదు. సాధారణంగా ఒకసారి దెబ్బతిన్న తర్వాత మరొకసారి కచ్చితంగా ఎవరైనా సరే కళ్ళు తెరుచుకుంటారు. కానీ శ్రీ లీలా మాత్రం మళ్లీ అదే తప్పు చేస్తూ అభిమానులను టెన్షన్లో పెట్టేసింది. మరి అసలు విషయం ఏమిటో ఇప్పుడు చూద్దాం.. కే రాఘవేంద్రరావు దర్శకత్వ పర్యవేక్షణలో పెళ్లి సంద%ణ% అనే సినిమాతో హీరోయిన్గా తెలుగు తెరకు పరిచయమైంది శ్రీ లీల.. ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తలోనే ధమాకా సినిమాతో బ్లాక్ మాస్టర్ విజయాన్ని అందుకొని.. స్టార్ హీరోయిన్గా పేరు సొంతం చేసుకుంది. ఎంత వేగంగా అయితే స్టార్ స్టేటస్ లభించిందో.. అంతే స్పీడుగా బ్యాక్ టు బ్యాక్ డిజాస్టర్ సినిమాలు ఆమె ఖాతాలో పడ్డాయి. దీంతో శ్రీ లీల స్టోరీ సెలక్షన్ మీద, ఆమె యాక్టింగ్ మీద , క్యారెక్టర్ మీద పలు రకాల సెటైర్లు కూడా వినిపించాయి. ధమాకా సినిమాతో భారీ విజయాన్ని అందుకున్న ఈమెకు వరుసగా అవకాశాలు తలుపుతట్టాయి. అలా రామ్ పోతినేని తో స్కంద, బాలకృష్ణ హీరోగా నటించిన భగవంతు కేసరి సినిమాలో బాలయ్యకు కూతురుగా, మెగా మేనల్లుడు వైష్ణవ్ తేజ్ తో ఆదికేశవ, నితిన్ తో ఎక్స్ట్రా ఆర్డినరీ మ్యాన్, రాబిన్ హుడ్, మహేష్ బాబుతో గుంటూరు కారం, గాలి కిరీటి రెడ్డితో జూనియర్ ఇలా దాదాపు బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ఇందులో భగవంత్ కేసరి, గుంటూరు కారం సినిమాలు మంచి విజయాన్ని అందుకున్నా.. ఈమె కెరియర్ కి పెద్దగా ఇంపాక్ట్ చూపించలేదు. చివరిగా వచ్చిన జూనియర్ సినిమాతో నైనా సక్సెస్ అందుకుంటుంది అని అభిమానులు ఎంతగానో ఎదురు చూశారు. ఇందులో 'వైరల్ వయ్యారి' పాట ఈమె నటనను ఊహించని రేంజ్ కు తీసుకెళ్లింది. కానీ ఈ సినిమా కూడా పెద్దగా ఈమెకు వర్కౌట్ కాలేదు. పైగా పుష్ప 2 లో స్పెషల్ సాంగ్ చేసింది.



ఇప్పుడేమో రవితేజ తో మాస్ జాతర అంటూ ప్రేక్షకుల ముందుకు వస్తోంది. కానీ ఈ సినిమా హడావిడి కూడా పెద్దగా కనిపించడం లేదు. పైగా హిందీలో ఆషికీ 3 అంటూ అక్కడి ప్రేక్షకులను పలకరించడానికి వెళ్లిన ఈమె.. మొదట్లోనే ఎఫైర్ రూమర్స్ ఎదుర్కొంది. దీనికి తోడు ఆషికి 3పై కూడా అక్కడ పెద్దగా అంచనాలు ఉన్నట్టు కనిపించడం లేదు. ఇలాంటి సమయంలో ఇప్పుడు మళ్లీ తమిళంలో శివ కార్తికేయన్ తో పరాశక్తి సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అంతేకాదు ఈ సినిమా తర్వాత మళ్లీ శివ కార్తికేయన్ హీరోగా సిబి చక్రవర్తి దర్శకత్వంలో నటించబోయే సినిమాలో కూడా చేయబోతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అసలే మదరాసి సినిమాతో డిజాస్టర్ ను మూటగట్టుకున్న శివ కార్తికేయన్.. ఇప్పుడు పరాశక్తితో రాబోతున్నారు. కనీసం ఈ సినిమా అయినా ఈమె కెరియర్ కు సక్సెస్ అందిస్తుందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.


## జాన్వీ స్థానాన్ని ఆమె రీప్లేస్ చేస్తుందా?



ఏది ఎవరికి రాసి పెట్టి ఉంటే వారికే దక్కుతుందని పెద్దలు ఊరికే అనలేదు. సినీ ఇండస్ట్రీలో ఒకరు చేయాల్సింది మరొకరు చేయడం చాలానే జరిగాయి. అలాంటి సిట్యుయేషన్ ఇప్పుడు మరోసారి వచ్చింది. జాన్వీ కపూర్, కార్తీక్ ఆర్యన్, లక్ష ప్రధాన పాత్రల్లో దోస్తానా2 అనే సినిమాను ధర్మ ప్రొడక్షన్స్ కొన్నేళ్ల కిందట అనౌన్స్ చేసింది. కొంత భాగం షూటింగ్ అయ్యాక అనివార్య కారణాలతో మరియు కోవిడ్ వల్ల ఆ సినిమా ఆగిపోయింది.

స్క్రిప్ట్ లో మార్పులతో పాటూ క్యాస్టింగ్ లో కూడా.. అప్పట్నుంచి దోస్తానా2లో ఎన్నో మార్పులు జరుగుతూ రాగా, ఇప్పుడు తిరిగి ఆ సినిమా ట్రాక్ లోకి వచ్చినట్టు తెలుస్తోంది. మొదట్లో ఎన్నో ఆర్భాటాలతో మొదలైన దోస్తానా2 స్క్రిప్ట్ ను రీ రైట్ చేస్తున్నారని, స్క్రిప్ట్ లో మార్పులతో పాటూ మూవీ మెయిన్ క్యాస్టింగ్ లో కూడా మార్పులు చేస్తున్నట్టు మేకర్స్ ఈ ఏడాది మొదట్లో వెల్లడించారు. దోస్తానా2 మెయిన్ క్యాస్టింగ్ ను మార్చి, మళ్లీ కొత్త క్యాస్టింగ్ తో రాబోతున్నట్టు నిర్మాణ సంస్థ ప్రకటించగా, కార్తీక్ ఆర్యన్ మరియు నిర్మాణ సంస్థ మధ్య విబేధాలు తలెత్తాయి, అందుకే ఆయన్ను సినిమా నుంచి తప్పించారని వార్తలొచ్చాయి. అయితే అప్పటికే జాన్వీ కపూర్ 30- 35 రోజులు దోస్తానా2 కోసం వర్క్ చేసినప్పటికీ, రీక్యాస్టింగ్ అన్న తర్వాత ఆమె కూడా ఆ సినిమా నుంచి తప్పుకున్నారు. అయితే దోస్తానా2 కోసం మేకర్స్ కొత్త క్యాస్టింగ్ ను వెతుకుతున్న నేపథ్యంలో జాన్వీ కపూర్ ప్లేస్ లో లాపాటా లేడీస్ లో నటించిన ప్రతిభా రంతాను ఫైనల్ చేశారని తెలుస్తోంది. లక్ష్య ఈ ప్రాజెక్టులో కొనసాగుతున్నప్పటికీ కార్తీక్ ఆర్యన్, జాన్వీ కపూర్ మాత్రం దోస్తానా2 నుంచి తప్పుకున్నారు. కార్తీక్ ఆర్యన్ స్థానంలో విక్రాంత్ మాస్సేను తీసుకోగా, జాన్వీ ప్లేస్ లో ప్రతిభా రంతాను తీసుకున్నారని తెలుస్తోంది. ముందుగా ఈ పాత్ర కోసం శ్రీలీల పేరుని పరిశీలించినప్పటికీ ఆఖరికి ప్రతిభా రంతాను సెలెక్ట్ చేశారని తెలుస్తోంది. లాపాటా లేడీస్ లో తన యాక్టింగ్ తో అందరినీ ఆకట్టుకున్న ప్రతిభా రంతా దోస్తానా2 సినిమాకు కొత్త ఉత్సాహాన్ని తెస్తోందని అందరూ భావిస్తున్నారు. నేషనల్ అవార్డ్ విన్నర్ విక్రాంత్ మాస్సే ఈ సినిమాలో తాను నటిస్తున్న విషయాన్ని రీసెంట్ గానే కన్ఫర్మ్ చేశారు. 12%ష్త్ర% ఫెయిల్, ఎ డెత్ ఇన్ ది గంజ్, హసీన్ దిల్‌రూబా సినిమాల్లో తన నటనకు విమర్శకుల ప్రశంసలు అందుకున్న విక్రాంత్ మాస్సే, దోస్తానా2 కు స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలవనున్నారు. ఇదిలా ఉంటే 2019లోనే ధర్మ ప్రొడక్షన్ లో లక్ష్య లాంచ్ కావాల్సింది. కానీ దోస్తానా2 సినిమా ఆగిపోవడంతో అది జరగలేదు. ఇప్పుడు దోస్తానా2 తిరిగి మొదలవుతున్న సందర్భంగా ఎంతో కాలంగా వెయిట్ చేస్తున్న లక్ష్య లాంచ్ కూడా జరిగే అవకాశముంది.

## బిజినెస్ మ్యాన్ తో పెళ్లి.. త్రిష ఘాటు రిప్లై వైరల్..




సౌత్ స్టార్ హీరోయిన్ త్రిష కొద్ది రోజుల్లో వార్తలు నిలుస్తున్న విషయం తెలిసిందే. ఇండస్ట్రీలో వివాహం కాని హీరోయిన్ల జాబితాలో త్రిష ఒకరు కాగా.. ఆమె పెళ్లి ఎప్పుడు హాట్ టాపిక్ గా ఉంటుంది. త్వరలోనే వైవాహిక జీవితంలోకి అడుగు పెట్టబోతున్నట్లు కొద్ది రోజులుగా వార్తలు వస్తున్నాయి. సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతోంది. చంఢీగఢ్ కు చెందిన వ్యాపారవేత్తతతో త్రిష పెళ్లి ఫిక్స్ అయిందని.. ఇటీవల తల్లిదండ్రులు చూసిన ఈ సంబంధానికి ఆమె ఓకే చెప్పినట్లు టాక్ వినిపిస్తోంది. రెండు కుటుంబాలకు చాలా ఏళ్లుగా పరిచయం ఉండటంతో, పెద్దల అంగీకారంతో ఈ బంధం ముందుకు సాగుతోందని ఊహాగానాలు చక్కర్లు కొట్టాయి. దీంతో ఇప్పుడు త్రిష ఘాటుగా స్పందించారు. ఇన్స్టాగ్రామ్ స్టోరీస్ లో పోస్ట్ పెట్టిన త్రిష.. తన కోసం తన జీవితాన్ని ప్లాన్ చేస్తున్న వాళ్లను తాను ఎప్పుడూ ప్రేమిస్తానని తెలిపారు. ఇప్పుడు హనీమూన్ షెడ్యూల్ కూడా చెబుతారేమోనని వేచి చూస్తున్నా అంటూ సెటైరికల్ గా మాట్లాడారు. ప్రస్తుతం త్రిష పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారగా.. దాని ద్వారా పెళ్లి చేసుకోవట్లేదని చెప్పకనే చెప్పారు. అయితే 2015లో త్రిషకు వ్యాపారవేత్త వరుణ్ మణియన్ తో నిశ్చితార్థం జరిగిన విషయం తెలిసిందే. అయితే అది పెళ్లి వరకు కూడా వెళ్లలేదు. కొన్ని కారణాల వల్ల ఇరువురు ఆ నిశ్చితార్థాన్ని రద్దు చేసుకున్నారు. అందుకు పెళ్లి తర్వాత నటనను కొనసాగించే విషయంపైనే ఇద్దరి మధ్య అభిప్రాయ భేదాలు తలెత్తి ఎంగేజ్మెంట్ రద్దు చేసినట్లు టాక్ వచ్చింది. ఆ తర్వాత మళ్లీ కెరీర్‌పై దృష్టి పెట్టిన త్రిష వరుసగా సినిమాలు చేస్తూ వచ్చారు. వయసు 42 దాటినా త్రిష అదే గ్లామర్, గ్రేస్ తో దూసుకుపోతున్నారు. వరుస అవకాశాలు అందుకుంటున్నారు. షూటింగ్స్ తో బిజీగా గడుపుతున్నారు. ప్రస్తుతం తెలుగులో మెగాస్టార్ చిరంజీవి విశ్వంభర, కోలీవుడ్ స్టార్ హీరో సూర్య కరుప్పుతో పాటు మరిన్ని సినిమాలు చేస్తున్నారు. దర్శకుడు వశిష్ట దర్శకత్వంలో రూపొందుతున్న సోషియో ఫాంటసీ ఎంటర్టైనర్ విశ్వంభరలో చిరంజీవితోపాటు కీలక పాత్ర పోషిస్తున్నారు.

## అబ్బవరం గట్టి సౌండింగ్.. అప్డేట్ ఎప్పుడు..?

టాలీవుడ్ యువ హీరోల్లో సినిమా సినిమాకు గ్రాఫ్ పెంచుకుంటూ వెళ్తున్నాడు కిరణ్ అబ్బవరం. అదేంటో అతని సినిమా వస్తుంది అంటే ఒక సర్టెన్ కైండ్ ఆఫ్ ఆడియన్స్ బాగుంటుంది సినిమా చూద్దాం అన్నట్టు సిద్ధం అవుతున్నారు. అనతికాలంలోనే ఇలాంటి ఇమేజ్ తెచ్చుకోవడం మంచి విషయమే. ఐతే కిరణ్ అబ్బవరం క ముందు వరకు అందరిలానే వచ్చిన ప్రతి సినిమా చేస్తూ వెళ్లాడు. కానీ ఇప్పుడు తన పంథా మార్చాడని అనిపిస్తుంది. కథ వర్క్ అవుట్ అవుతుంది అన్నప్పుడే దాని మీద ఫోకస్ చేస్తున్నాడు. ప్రస్తుతం కె ర్యాంప్ తో రాబోతున్నాడు కిరణ్ అబ్బవరం. అనిరుద్ రవిచందర్ మ్యూజిక్.. ఆ సినిమా ప్రమోషన్స్ లో తన నెక్స్ట్ సినిమా గురించి హింట్ ఇచ్చేశాడు కిరణ్ అబ్బవరం. ఆల్రెడీ సోషల్ మీడియాలో కిరణ్ అబ్బవరం నెక్స్ట్ సినిమా చాలా భారీగా ఉండబోతుంది అన్న టాక్ మొదలైంది. ఐతే ఆ సినిమా ఏంటి.. ఆ డైరెక్టర్ ఎవరు అన్నది ఇంకా క్లారిటీ రాలేదు. ఐతే లేటెస్ట్ ఇంటర్వ్యూలో కిరణ్ అబ్బవరం ఓపెన్ అయ్యాడు. ఇది



చాలాఎర్లీ కానీఅవును పెద్ద సినిమా వస్తుందిఅంతాసెట్టైంది అని అన్నాడు. అంతేకాదుఆసినిమాకు అనిరుద్ రవిచందర్మ్యూజిక్ అందిస్తున్నట్టు తెలుస్తుంది. తమిళ డైరెక్టర్ తో కిరణ్ అబ్బవరం సినిమా దాదాపు లాక్ అయినట్టే. తెలుగు, తమిళ్ బైలింగ్వల్ మూవీగా ఇది వస్తుందట.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com